స్థాపితము 1928 రిజిస్టర్ నెం. ఎ. 93

గోలకొండపత్రిక

101481

సంపాదకుడు: ఎన్. నరోత్తమ రెడ్డి ఎమ్. ఏ.

సంపుటి: 14 సంచిక: 202 :: హైదరాబాద్, గురువారము 3 - 8 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

కేంద్ర కార్మిక మంత్రితో శ్రీ మహదేవసింగ్

న్యూఢిల్లీ. ఆగస్టు 2: కేంద్ర సిబ్బంది సమ్మెల్ని, బయటివారు వారి యూనియన్లలో కార్యకర్తలుగా పనిచేయడాన్ని నిషేధించడానికి ఉద్దేశించిన బిల్లు ప్రస్తుత పార్లమెంటు సమావేశములో ప్రవేశపెట్టండదని కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడాయనను కలిసిన హింద్ మజ్‌దూర్ సభ్యుడు శ్రీ మహదేవ్ సింగ్‌కు తెలిపారు. బోనస్ కమీషన్‌ను గురించికూడా శ్రీ సింగ్ చర్చించారట. యూనివర్సిటీ సిబ్బందికి కూడా వర్తించేట్లు పారిశ్రామిక వివాదాల చట్టాన్ని సవరించాలని శ్రీ మహదేవసింగ్ కేంద్ర కార్మిక మంత్రిని కోరారని తెలుస్తున్నది.

బెంగాలీ జర్నలిస్టుకు మాగ్సేసే బహుమతి

మనిలా, ఆగస్టు 2: కలకత్తాలోని బెంగాలీ దినపత్రిక 'జుగంతర్'లో అసిస్టెంటు ఎడిటర్‌గా పనిచేస్తున్న శ్రీ అమితాభ చౌధరికి జర్నలిజం-సాహిత్య రంగానికి సంబంధించి [illegible] మాగ్సేసే బహుమతి యీయదగినదిగా ఉన్నదని ఎంపికచేయబడింది. తన వృత్తిలో ఎట్టి లొంగుబాటూ లేకుండా అసాధారణ ధైర్యముచూపిన వ్యక్తి శ్రీ చౌధరి. ఆయన ప్రభుత్వములోని లోపాలను విమర్శిస్తూ వెల్లడించిన రహస్యాల ఫలితముగా 50 మంది అధికారులు శిక్షింపబడ్డారు.

పిచక్షణచూపని స్నేహదృష్టి, మానవతాశీలమునే నాగరకత

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ అనుపత్రినుండి రాష్ట్రపతి భవన్‌కు చేరుకోగానే మనుమరాలు హారతియిచ్చిన దృశ్యం. జయనినాదాలతో డా॥ ప్రసాద్‌కు ఘనస్వాగత మివ్వబడింది.

డా॥ రాధాకృష్ణ నిర్వచనం

యూనివర్సిటీలో సాంకేతిక ప్రజ్ఞతోపాటు మానవీయతనుకూడా నేర్వాలని ఉద్బోధ

మద్రాసు, ఆగస్టు 2

"విద్యఅంటే కేవలం విద్యార్థికి సమాచారం అందజేయడం కాదు. ప్రజలకు సత్ప్రవర్తనకు చెందిన అలవాట్లు ఏర్పరచి సజ్జనైన హుందాగల మానవులుగా వారిని తీర్చిదిద్ద గలిగేదే విద్య: కులమతవర్గ వర్ణ విచక్షణ లేకుండా ఎదుటి వ్యక్తిని స్నేహదృష్టితో గౌరవించ గలగడమే నాగరకతకూ, మానవతకు తాత్కాణం" అని తాత్కాలిక రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ మద్రాసు విశ్వవిద్యాలయ శతజయంత్యుత్సవ భవనాలకు ప్రారంభోత్సవం జరుపుతూ యీ సాయంత్రం నిర్వచించారు.

సెనేట్ భవనానికి ప్రక్కగా మెరీనాలో ఈ నూతన భవనాలు నిర్మింపబడినాయి.

తాత్కాలికరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఈఉదయం "పుష్పక్" విమానంలో మద్రాసు వచ్చారు. ఆయన వెంట కేంద్రమంత్రి డా॥ బి. గోపాల రెడ్డి కూడా ఉన్నారు. విమానాశ్రయంలో మద్రాసు గవర్నర్, తదితర ప్రముఖులు స్వాగతమిచ్చారు. డా॥ రాధాకృష్ణ రేపు మద్రాసునుండి విజయవాడవద్దగల గన్నవరం విమానాశ్రయానికి చేరుతారు. అక్కడనుండి ఆయన విజయవాడ, మచిలీపట్నం, కాకినాడ మున్నగునగరాల్లో పర్యటించగలరని తెలుస్తున్నది.

వ్యక్తిత్వం సృష్టించగల పునాదివి గట్టిపరచి ప్రాతిపదికతత్వంగల విద్యకూ, వృత్తి విద్యకూ తేడాఉందని డా॥ రాధాకృష్ణ అన్నారు.

మనదేశంలోని అనేక సమస్యలకు మూలకారణం ఆర్థికంగాగల వెనుకబడిన తనమేనంటూ డా॥ రాధాకృష్ణ ప్రభుత్వం ఈ వెనుకబడిన తనాన్ని నిర్మూలించడానికి యెంత ప్రయత్నించినా ఆ ఒక్క ప్రయత్నం సమస్యను పరిష్కరించజాలదనీ ఇంజనీరింగ్, వ్యవసాయం మున్నగు రంగాల్లోని విద్యార్థులకు నైపుణ్యం కలిగించడం ద్వారా ప్రభుత్వ ప్రయత్నాలకు యూనివర్సిటీలు తోడుగా నిలవాలనీ అన్నారు. అప్పుడు ప్రజల జీవనస్థాయి పెంచే అవకాశం ఉంటుంది. సాంకేతికంగా విజ్ఞానం అందజేసి అరూపంగా నాగరికతను అవలంబింపజేసినంత మాత్రాన చాలదనీ మానవత్వం కలిగి ఉండడమే నిజమైన నాగరకత"అని యూనివర్సిటీలు గుర్తుంచుకోవాలనీ డా॥ రాధాకృష్ణ తెలిపారు.

పర్వత భాగం కూలి పూర్తిగ్రామం ధ్వంసం

నందప్రయాగ్, ఆగస్టు 2

గత శుక్రవారం మధ్యరాత్రి పర్వత భాగం కూలిపడటం వల్ల ఒక గ్రామానికి గ్రామంపూర్తిగా ధ్వంసమయినది ఆ గ్రామంలో గల 55 మంది చనిపోయారు. ఈ గ్రామంపేరు పట్టికెలిపార్. ఇది కేదార్ నాథ్ కు వెళ్ళే త్రోవలో ఉన్నది. ఈ గ్రామములో12కుటుంబాలుమాత్రమే నివశిస్తున్నాయని ఒక ఏడేండ్ల బాలిక మినహా వీరంతా చనిపోయారని తెలుస్తున్నది.

శాసనసభ ప్రశ్నోత్తరాలు:

రాష్ట్ర సలహాసంఘం; సమాచారశాఖ పునర్నిర్మాణం; వ్యవసాయ కూలీ వేతనాలు

హైద్రాబాద్, ఆగస్టు 2

కృష్ణాజిల్లాకు చెందిన ఒక సర్కిల్ ఇనస్పెక్టర్, మరొక సబ్ ఇనస్పెక్టర్ ఉద్యోగ నిబంధనావళిని పుల్లంఘించి అవినీతికి పాల్పడినారనే ఆఖియోగము పై సస్పెన్షన్‌లో యుంచబడ్డారని నేడుశాసనసభ ప్రశ్నోత్తర సమయంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శ్రీ బావయ్యకు తెలిపారు.

నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఎలక్షన్‌రోల్స్ అన్నీ నాగర్‌కర్నూల్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారివద్ద అమ్మకానికై వుంచబడినాయని అవన్నీ అయిపోయినందున మరొక 10 కాపీలను అమ్మకానికి యుంచుకోవాల్సిందిగా అధికారి కోరబడినాడని శ్రీ మహేంద్రబాబ్‌కు ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రభుత్వ యాజమాన్యంలో నున్న అన్ని పరిశ్రమలలోని ప్రభుత్వ హక్కులను బిర్లాబ్రదర్స్‌కు అమ్మే ప్రతిపాదనేదీలేదని మరోసభ్యునికి ఆయన ప్రత్యుత్తరించాడు.

గనులు, ఖనిజ సంపద

సలహా సంఘం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగనులు, ఖనిజ సంపదల సలహా సంఘాన్ని ప్రభుత్వము యీ మధ్య పునర్నిర్మాణము చేసిందని, నిజానికది 1957 లో నే యేర్పాటు చేయబడిందని ముఖ్యమంత్రి మరోప్రశ్నకు సమాధానమిచ్చారు.

మైనింగ్ పరిశ్రమాభివృద్ధికి ప్రణాళికను తయారుచేయుట, మైనింగ్, ఫ్యాక్టరీలు, తదితర చట్టాలను పరిశీలించి అనుభవ దృష్ట్యా తగుమార్పులు చేయుట, గనుల ప్రాంతాలకు రోడ్డు, రవాణా సౌకర్యాలను కలిగించుట. కార్మిక సంక్షేమం విషయాల్లో కమిటీ ప్రభుత్వానికి సలహాలిస్తుంది.

రాష్ట్రానికి 2 లక్షల అదనపు

కదుళ్ళు

రాష్ట్రములోని పత్రిపరిశ్రమలో కదుళ్ళ సంఖ్యను పెంచుటకు ప్రభుత్వ మనుమతించలేదని శ్రీ శాస్త్రిరెడ్డికి ముఖ్యమంత్రి తెలియజేశారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ యీమధ్యే కేంద్రమంత్రి శ్రీ కె.సి.రెడ్డితో సంప్రదించినపుడు 2లక్షల కదుళ్ళను పెంచుటకు ఆయన అంగీకరించాడని, యీ విషయంలో ప్రతిపా

(చివరిపేజీ చూడుడు)

పాఠశాలలు చాలవరకు మూసివేయబడ్డాయి. ఆఫీసులకు సైకుకు చేరగలిగినవారు కడు అరుదు.

కుంభవృష్టి ఉదయం 11-30కు వెలిసింది.

ఢిల్లీలో యీ ఉదయం రైళ్ళు విమానాలు కూడా 11-30 వరకు నడువలేదు. న్యూఢిల్లీ, పాతఢిల్లీ రైలుస్టేషన్‌లు జలమయమైప్లాట్‌ఫారాలమీద నీళ్ళుప్రవహించి ఆటోమాటిక్ సిగ్నల్ నిస్సం పనిచేయలేదు. విమానాలన్నీ మూడుగంటలు ఆలస్యముగా బయలుదేరాయి. ఢిల్లీకి చేరవలసిన విమానాలను కరాచీ, లక్నో, ఆగ్రాలకు మళ్ళించారు. పంజాబ్‌లోకూడ వాతావరణం సరిగా లేనందున (అమృతసర్‌కు పోయే విమానం బయలుదేరనే లేదు.

గద్వాలలో కుంభవృష్టి:

307 ఇండ్లు నేలమట్టం

ఇరువురి మృతి; రోడ్లు, కుంటలకుకూడా గండ్లు

(మా విలేఖరి)

గద్వాల, ఆగస్టు 2

మహబూబు నగరం జిల్లా గద్వాలలో జులై 30, 31వ తేదీలలో ఎడతెరిపి లేకుండా కుండపోతగా వర్షాలు కురిసినందువల్ల 307 ఇండ్లు కూలిపోయాయి. ఈనష్టము అంచనా రూ.24,885 = 00లకు కట్టారు. మోనమ్మ అనే 70 సంవత్సరాల వృద్ధ స్త్రీ ఇల్లు కూలడమువల్ల చనిపోయింది.

గద్వాల ప్రాంతములో ఈ వేలాదిగా ఆగకుండా పడుతున్న అత్యధిక వర్షాల మూలముగా యీ సంవత్సరం పచ్చికరవు హేర్పడే సూచనలు కనపడుచున్నవి. గద్వాల పట్టణములో ప్రతిమట్టి యింటిలోనూ ఊటలుపుట్టుతున్నవి.

అఖండ తుఫాను వర్షాలవలన యింతవరకు నూటికి తొంబది వరకు మధ్యరకము, శ్రామిక జీవజనాలయిండ్లన్నీ ప్రతిరోజూ కూలిపోతూనే వున్నవి. వీనికితోడు 28-7-61 శుక్రవారంనుండి మరణాలుకూడ ఆరంభమైనవి. ఆరోజు సాయంత్రం మొదలు 29-7-61 శనివారము ఉదయం వరకు యేనుగతొండపు ధారతో ఆగకుండా వర్షము కురిసింది. ఈవర్షాలకు గద్వాలలో గంజిపేట ప్రాంతములో రాత్రి పడుకొని యుండగా ప్రక్కన గోడకుప్పగాకూలి సుమారు ఆరువది ఏళ్ళ మాలస్త్రీ ప్రాణాలు వదలింది ఇంకొక చోట ఒక మగవాడు చనిపోయినాడని తెలిసింది.

29-7-61 శనివారము ఉదయము స్థానికంలోని ప్రభుత్వపు సెంట్రల్ ప్రైమరీ స్కూలు తెరచి చూడగా అందులోనూ కొంత ప్రాంతముకూలి పడివుండినది. ఆకారణముగా 29 వ తేది ఉదయము పిల్లకాయలనందరినీ ఇండ్లకు పంపి ఆబడి మూసివేశారు.

ఈ సెంట్రల్ ప్రైమరీ స్కూలు గద్వాల సంస్థానమువారి ప్రాచీన రాచనగళ్ళలో నెలకొల్పబడి సాగుచున్నది. ఇచటి కళాశాలకూడ ఈరాచనగళ్ళలోనే వున్నది

ఈకళాశాల భాగములునూ శిథిలావస్థలోనే వున్నవి. ఈ భాగాలందునూ గదుల కప్పులన్నీ నీరుకారడమూ పొటుకులు యెత్తడమూ అయివున్నది.

ఈ వర్షాలు యిలాగే ఇంకా ఒకటి రెండు రోజులు కనుక సాగితే నూర్లమీదకుటుంబాలవారు నిరాశ్రయులయ్యేస్థితి కలుగునట్లుగా నున్నది.

ఈ సందర్భములోనే మునిసిపాలిటీవారు గోరుచుట్టుమీదరోకటిపోటుగా మూడు పంచవర్షరముల ఇండ్ల పన్నుల బకాయాల వసూళ్ళు ప్రారంభించినారు.

ప్రభుత్వము అతివృష్టి నష్టాలను పరిశీలించినివేదిక లందించుమని స్థానిక అధికార వర్గాలను సర్క్యులర్ల ద్వారా ఆదేశించితే యిక్కడి వారు జీవుకార్లు తిరుగగల ప్రాంతాలు చూచి తాము చూచిన మేరకు తోచినట్లు వ్రాసి పంపుతారు. వెనుక మా గద్వాల రాయచూరుజిల్లా క్రింద వున్న పుడురాయచూరు కలెక్టరు శ్రీ డాభే అనువారు డబ్బు వెంటపెట్టుకొని మోకాలిబంటి నీటివానలో గద్వాలకు వచ్చి స్వయముగా పరిశీలించి బీదలకు యథోచిత సహాయము చేసి వెళ్ళినారు.

స్థానిక ప్రజాసంస్థల వారేమి, మునిసిపాలిటీవారేమి ప్రతిసందు పరిశీలించి ప్రజల ఆర్థికస్థితుల విచారించి వారికి తగుసహాయములు వెంటనే లభింపచేయుటకు ప్రభుత్వముతో ప్రయత్నము గావించవలయునని కోరబడుతున్నది. ఇండ్ల పన్నులబకాయలను యీకడగండ్ల కాలంలో ఆపుదల చేయవలెననికూడా మునిసిపాలిటీవారిని కోరుతున్నారు.

అధిక వర్షాలకు యెన్నో రోడ్లు, కుంటలు తెగిపోయినవి. గద్వాల మునిసిపల్ చైర్‌మన్ శ్రీ ధర్మవరం సత్యారెడ్డి రెండు రోజులనుంచీ నగరములో తిరిగి శిథిల గృహ వివరములు సేకరించి ప్రభుత్వమునకు వర్తమాన మంద చేశారు. ప్రభుత్వ సహాయ వివరాలు తెలిసి తరువాత ఒక సబ్‌కమిటీ యేర్పాటుచేసి పూర్తిగా ఆర్థికముగా అణగారి పోయినట్టి ఇండ్లవారికి సహాయము చేయునట్లు నిర్ణయించామని శ్రీ సత్యారెడ్డి చెప్పారు. గద్వాల హాస్పిటాలు వ్యవహారాల విషయంలో ప్రభుత్వముతో యెంతో పోరాడుతున్నాము. గద్వాల హౌస్ డిస్పెన్సరికి ఒక మగ డాక్టరు నిర్ణయమైనారు కాని డాక్టరును పంపించడంలో జాగు జరుగుతున్నదన్నారు.

శ్రీ కోటయ్య ఆరోపణకు ఆగస్టు7న మంత్రి సమాధానం

దానిపై చర్చకు వీలున్నదీ లేనిదీ తెలియజేస్తానని సభాపతి రూలింగ్

హైదరాబాద్, ఆగస్టు 2

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పర్గడకోటయ్య చేసిన ఆరోపణలకు ఆగస్టు 7న లఘుపరిశ్రమల మంత్రి ఇవ్వనున్నవ్యక్తిగతసమాధానంపై చర్చ జరుపుటకు అనుమతించాలా లేదా అను విషయమై సభాధ్యక్షులు శ్రీ కాళేశ్వరరావు ఆగస్టు 7 న తన నిర్ణయాన్ని తెలుపుతానని నేడు శాసనసభలో ప్రకటించారు.

గవర్నర్ ప్రసంగంపై ప్రవేశపెట్టబడిన అభినందన తీర్మానచర్చా సందర్భమున శ్రీ కోటయ్య మంత్రిపై కొన్ని ఆరోపణలు చేశారు.

శాసనసభ నిబంధనల ప్రకారము విరామ, ఆక్షేపణ, విశ్వాసరాహిత్య తీర్మానాలపై చర్చజరుపవచ్చో లేదో ఆగస్టు 7 నవే తెలియజేస్తానని కూడ శ్రీ కాళేశ్వర రావు చెప్పారు.

వ్యక్తిగతముగా యిచ్చుసమాధానముపై చర్చ జరుపవచ్చునా? లేదా? ఒకవేళ జరిపినచో శాసనసభ నిబంధనావళిలోని యేసూత్రం క్రింద జరుపాలి అను అంశాలపై నేడు చాలా వరకు చర్చ జరిగినది.

పార్టీక్రమశిక్షణ నవలంబించకున్న పార్టీ ప్రాతిపదిక ప్రభుత్వానికి గాని, ప్రజాస్వామ్యమునకుగాని క్షేమదాయకంకాదని సభాధ్యక్షులు అన్నారు.

"మనము బ్రిటన్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అనుసరిస్తున్నాము ప్రజాస్వామ్యాన్ని విజయవంతము చేయాలనే కుతూహలం మనకు ఉంది. ప్రజాస్వామ్యంలో పార్టీ క్రమశిక్షణ ముఖ్యాతిముఖ్యమైంది. కాని యిచట అధికారంలో ఉన్న పార్టీసభ్యుడే ఒక మంత్రిపైఆరోపణలుచేయుచున్నాడు" అని శ్రీ కాళేశ్వరరావు ఆశ్చర్యం వెలిబుచ్చారు.

కాంగ్రెసు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుచు శ్రీ కాళేశ్వరరావు "మీలో క్రమశిక్షణ లేదా? ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధిపరచుమార్గము యిదేనా? ప్రతిపక్షసభ్యుడు ఒకమంత్రిపై ఆరోపణచేసిన అందు అర్థముంటుంది. అయినా ఈవిషయంలో నాకు ఎలాంటి సంబంధములేదు. సభాధ్యక్షునిగా సభ్యులందరి హక్కుల పరిరక్షణకు నేనిక్కడ ఉన్నాను" అని తెలిపారు.

విషయం ముందుగా పాటసమావేశంలో చర్చకు రావలసి ఉండెను. కాని శాసనసభలోకాదు. అయితే శాసనసభలో మొదట చర్చకువచ్చింది కనుక మంత్రివ్యక్తిగతంగా సమాధానమిచ్చుటకు అనుమతించాల్సి ఉందని ఆయన చెప్పారు.

బహుశా పార్టీలో తనకు బలంలేదని శ్రీ కోటయ్య సభలోనే ఈ విషయాన్ని లేవదీసిఉండవచ్చునన్న అనుమానమును ప్రకటించారు.

శ్రీ కొండాలక్ష్మణ్ మంత్రిపదవి నలంకరించుటకు పూర్వమున్న నడవడిపై తన ఆరోపణలు ఉన్నాయనీ, మంత్రికాక పూర్వము తాను సంబంధము కలిగియున్న సంస్థలపై చేయబడిన ఆరోపణలను మంత్రిగా కప్పిపుచ్చుతూ వచ్చారని, లఘుపరిశ్రమల శాఖ నుండి మంత్రిని తప్పించాలని యింతకుముందు యెన్నో పర్యాయాలు ముఖ్యమంత్రితో గూడ విన్నవించుట జరిగిందనీ, ఆరోపణలన్నీ అధికార పత్రాలలోనే ఉన్నాయిగానీ తాను కొత్తగా చేసినవేమీ కావని శ్రీ కోటయ్య చెప్పారు.

సభ్యుడు యే అధికార పత్రాల నుండి తనపై ఆరోపణలుచేశారో అట్టి పత్రాలు తనకు ఈరోజే అందజేయబడినందున వ్యక్తిగతసమాధానమిచ్చుటకు కొంతవ్యవధి నివ్వాలిందిగా శ్రీ కొండా లక్ష్మణ్ సభాధ్యక్షునికోరగా ఆయన అంగీకరించి ఆగస్టు 7 న సమాధాన మివ్వాల్సిందిగా కోరారు.

ఈ విషయమై చర్చించుటకు అవకాశం కల్పించాలని ప్రతిపక్ష నాయకుడు కోరాడు.

బ్రిటిష్ పార్లమెంటరీ విధానంలో ఒక మంత్రిపై ఆరోపణలుచేసిన అవిశ్వాసాలని ఋజువగునరికి రాజీనామా యిస్తాడు. కాని అది కూడ ఇక్కడ అనుసరించుటలేదని ఆయన అన్నారు.

మంత్రి సమాధానానంతరం చర్చకు అవకాశం కల్పించాలని శ్రీ జి. లచ్చన్న, యింకా పలువురు సభ్యులు చర్చానందర్భంగా కోరారు.

సముద్రమధ్యంలో మునిగిపోయిన1000మంది బెస్తవారు

66 మంది మాత్రం లెక్కతేలడం లేదట; వారికై కేరళప్రభుత్వపు గాలింపు

త్రివేంద్రం, ఆగస్టు 2

గతరాత్రి కజకూత్తం రేవు నుండి త్రివేంద్రం వైపు చేపలు పట్టడానికి నావల్లో బయలుదేరిన 1100 మంది బెస్తవారు సముద్రపు అలల తాకిడికి నావలు మునిగిపోగా ప్రమాదం పాలయ్యారు. వారిలో చాలా మంది యీదుకొని ఒడ్డులు చేరుకొనే ఉంటారని భావించబడుతున్నది. అయితే 66 మంది మాత్రం లెక్క తేలడం లేదు.

సముద్రంలో నావలు మునిగి ప్రమాదం పాలైన బెస్తవారినిరక్షించే నిమిత్తం యీవేళ పోలీసు దళాలు, విమానాలు, నౌకలు వినియోగింపబడుతున్నాయి.

సముద్రంలో కొట్టుకుపోయి ఏ తీరంలోనైనా యీ బెస్తవారు దొరికితే జాగ్రత్తగా కాపాడాల్సిందిగా కేరళ ప్రభుత్వం మద్రాసు, బొంబాయి, కొలంబో రేవుల అధికారులకు విజ్ఞప్తులు పంపింది. కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంతానుపిళ్ళై ఇతర మంత్రులు తీరంలో స్వయంగా పర్యటనకు వెళ్ళారు.

కజకూత్తం రేవునుండి 900నావల్లో బయలుదేరిన వెయ్యి మందిలో అరడజను మంది మాత్రమే తిరిగి రాలేదట. వెత్తికాడ్ ప్రాంతం నుండి 86 నావల్లో బయలుదేరిన 144 మందిలో 20 నావలూ 60 మంది బెస్తవారూ కానరావడంలేదని అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

బుగ్గవాగుపొంగి ఇల్లెందు జలమయం

ఇల్లెందు, ఆగస్టు 2

ఇల్లెందులో విపరీతమైన వర్షాల వలనచాదాపు వెయ్యికిపైగా గృహములు నీటిలోమునిగి పోయినవి. బుగ్గవాగు సమీపంలోగల గృహములలో నీరు నిండుటవలన అస్తినష్టములు మిక్కిలి కలిగినవి. ఆహార పదార్థాలు మున్నగు సరుకులు యావత్తూ నీటిలో కొట్టుకొనిపోయినవి. ట్రంకు పెట్టెలు పాత్ర సామానులు అన్నీ పోయినవి. గ్రామం సముద్రంవలె కనపడినది. ఈ వర్ష ప్రవాహమువలన వందకుపైగా గృహములు పూర్తిగా కూలిపోయినవి. అనేక గృహములకు నష్టం కలిగినది. గృహములు కోలుపోయిన వారలకు నిలువనీడ లేకుండా కట్టుబట్టలు తిండిగింజలు లేకుండా అయినది. ప్రజలు నానా యిబ్బందుల పాలవుచున్నారు. యీ వరద ప్రమాదం ఎన్నడూ యిచ్చట జరిగియుండ లేదు. కాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దమ్మిలాల్ గారు యీ పరిస్థితులను పైఉన్నత అధికారులకు ఎరుక పరుస్తూ సత్వర సహాయ కార్యక్రమాలు జరిపించాలని అభ్యర్థించారు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు, కోటపున్నయ్య.

ఐరోపా ఉమ్మడి మార్కెట్:

అవసరమైతే కామన్వెల్తు సమావేశం

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ ప్రకటన

లండన్, ఆగస్టు 2

కామన్వెల్తు దేశాలు కోరినట్లయితే ఐరోపా ఉమ్మడి మార్కెటు వ్యవహారము చర్చించేందుకు కామన్వెల్తు ప్రధానులు లేదా ఆశాఖ మంత్రుల సమావేశాన్ని బ్రిటన్ ఏర్పాటు చేస్తుందని నేడు బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ అన్నాడు.

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరాలంటే కామన్స్‌సభ ఆమోదము ఉండాలని నేడు మాక్మిలన్ బ్రిటిష్ పార్లమెంటులో వక్కాణించాడు. అన్నిదశల్లో అన్నిస్థాయిల్లో కామన్వెల్తు దేశాలతోకూడా సంప్రదిస్తామన్నాడు.

ఈ ఉమ్మడి మార్కెటు వ్యవహారమంత క్లిష్ట వ్యవహారాన్ని బ్రిటన్ ఎన్నడూ ఎదుర్కోలేదనికూడా మాక్మిలన్ తెలిపాడు. నేడు మాక్మిలన్ కామన్స్ సభలో ఉమ్మడి మార్కెట్ సత్యత్వాన్ని బలపరచవలసిందిగా కోరుతూ తెచ్చిన ప్రతిపాదనపై రెండు దినాల చర్చ ప్రారంభమైంది.

ఢిల్లీలో కుంభవృష్టి

నల్గురిమృతి, 9 మందికి గాయాలు

న్యూఢిల్లీ. ఆగస్టు 2

నేటి తెల్లవారు జామున 8 నుండి మధ్యాహ్నం 11-30 వరకు కురిసిన కుంభవృష్టికి ఢిల్లీ నగరం జలమయమై ముగ్గురు పసిపిల్లలతోపాటు నలుగురు వరదనీట కొట్టుకుపోయి మరణించారు.

ఇండ్లుకూలి మరో 9 మంది గాయపడ్డారు. చనిపోయిన వారిలో ఒక వ్యక్తి. ఇద్దరుపిల్లలు సఫ్దర్ జంగ్ విమానాశ్రయంవద్దగల ఒకమాన్‌హోల్‌లో పడి మరణించారు. 8 గంటల్లో 7న్నర అంగుళాల వర్షపాతం పడింది. గత 64 సంవత్సరాలుగా ఇంతకుంభవృష్టి ఎన్నడూ ఢిల్లీలో కురువలేదట.

ఉదయం కుంభ వృష్టికి పల్లపు ప్రాంతాలు అన్నీ జలమయమయినాయి. లజపత్‌నగర్‌లో ఒకమూడేళ్ళ బాలిక వరదనీట కొట్టుకు పోయింది. ఈవర్షం తాకిడికి నిలువలేక కొన్ని బస్సులే తలక్రిందయి పోయాయి.

ఢిల్లీనగరంలోని కొన్ని ప్రాంతాల్లో 7 అడుగుల లోతునీరుకూడ నిలిచింది. రోడ్లు కొన్ని గండిపడడముతో బస్సు సర్వీసు సరిగా సాగలేదు.

కాంగోలోసిరిల్ అదౌలా

ప్రభుత్వానికి పార్లమెంటు మంజూరీ

బ్రస్సెల్స్, ఆగస్టు 2

కాంగోలో సిరిల్ అదౌలా ప్రధానిగా నూతన ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తూ కాంగో ఉభయ శాసనసభలూ నేడు ఓటు చేసినట్లు కాంగో వార్తా సంస్థ లియోపాల్డువిల్ నుండి ప్రకటించింది.

ఎం పి టి. వెంకటప్పయ్య జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి జిల్లా కలెక్టర్ నటరాజన్, డిప్యూటీకలెక్టర్ రాఘవ రెడ్డి, తహసిల్దార్ దయాకర్ రావు గార్లు స్వయముగా పరిస్థితులను పరిశీలించారు. అధికారులవెంట శ్రీ దమ్మిలాల్ పురప్రముఖులుఉన్నారు. హైస్కూల్ విద్యార్థులు బట్టలు [illegible] చేసి బీదలకు పంచుటలో సహాయపడినారు. ప్రభుత్వ సహాయం ఎక్కువగా లభించాలని [illegible] గారు అభ్యర్థిస్తున్నారు.

తెలంగాణా

మునిసిపల్

అక్టోబరులో

డిప్టికలెక్టర్

మిర్యాలగూడ (నల్గొండ)

ఇట్లు వ్రాయుచున్నారు. కొన్ని దినములనుండి కంటిజోడు వాడుచున్నాను. లోగడ వాడిన అద్దములు మార్చవలసి వచ్చినది. చదువుటకు వ్రాయుటకు చాల ఇబ్బందిగా ఉండెను. ఈ తడవ డాక్టర్ లుఖ్మాన్ గారితో నేత్రపరీక్ష చేయించి కంటిజోడు ఎన్నుకొనుటకు నిర్ధారించితిని. అదే ప్రకారం 1960 జులై 4వ తేది డాక్టర్ గారి షోరూం "జనతా ఆప్టిష్యన్" నిజాంషాహీ రోడ్ హైద్రాబాద్ పోయి లుఖ్మాన్ గారిచే పరీక్ష చేయించుకొంటిని. తన కర్మాగారము నుండి యే ఒక జోడు చేయించిఇచ్చిరి. చాల అనుకూలముగా నున్నది. నేను షోరూంలో గడిపిన కొద్ది సమయములో డాక్టర్ గారి విధేయత రోగులతో వారి ప్రవర్తన నాకు చాల సంతోషము అనిపించినది. ప్రజలలో వీరి పలుకుబడి చాల అధికమని గ్రహించితిని. రోగులయెడ ప్రేమాదరాలు ప్రకటించును. నేత్రపరీక్షా నిపుణుల కుటుంబములోనివారు. మంచి నేర్పరి మూడు తరముల నుండి యీ నేత్ర చికిత్స చేయుచున్నారు. వీరి షోరూం ఏర్పాట్లు చూచి నాకు చాల ఆనందము కలిగినది. ఇందు పనిచేయు ఉద్యోగులు, పనివారు చాల క్రమశిక్షణతో మెలగుచుందురు. నిజానికి డాక్టర్ లుఖ్మాన్ గారు చాల దీర్ఘానుభవముగల నేత్ర పరీక్షా నిపుణులు. తన వృత్తిలో చాల ఖ్యాతిగలవారు. అవసరము గల ప్రజానీకము వీరి అనుభవమునుండి తప్పక లాభపడగలరని ఆశిస్తూ డాక్టర్ గారి పురోభివృద్ధికి వారి ఆరోగ్యమును ఆశిస్తున్నాను.

సం:

మీరును మీ కంటి జబ్బుల నివారణకు కంటి అద్దములకొరకు దేశపు ప్రఖ్యాత నేత్ర చికిత్సా నిపుణుని సేవను పొందండి.

నోట్:- స్త్రీలకు ప్రత్యేక వర్జా యేర్పాటు కలదు.

6వ సంయుక్త వారం!

శాంతికళా ఫిలిమ్స్

శాంత

సాగర్- హైద్రాబాద్.

ఆటలు: 6-00, 9-30

ప్యారడైజ్

సికింద్రాబాద్.

ఆటలు: 6-00, 9-30

రాజరాజేశ్వరి అశోక్

వరంగల్. నిజామాబాద్.

—ఈస్టు ఇండియా విడుదల.

15 వ వారము!

ప్రసాద్ ప్రొడక్షన్స్:

అర్థాంగి

రాయల్ - హైద్రాబాద్

3 ఆటలు: 3-00, 6-15, 9-30

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

3 ఆగస్టు 1961

గురువారము

ఆచార్య ప్రఫుల్ల చంద్రరే

ప్రకృతి రహస్యములు కొన్ని దుర్భేద్యమైనవి.

ఈసత్యము అన్నిటికన్న మిన్నగా మహాపురుషుల చరిత్రలకు వర్తించుచుండును. అదియేమి చిత్రమో గాని, మహానుభావులనేకులు దేశఅవసరాలకు అనుగుణముగా జన్మించి తమ కర్తవ్యములను నిర్వహించి వెళ్ళిపోవుటకు ప్రపంచ చరిత్రలో అనేక ఉదాహరణములు కనుపించుచున్నవి. గత శతాబ్దములో జన్మించిన భారత నాయకుల పవిత్ర చరిత్రలు యిటువంటి ఉదాహరణములేనని చెప్పవచ్చును. రాజకీయ సాంఘిక, విద్యావైజ్ఞానిక సాహిత్య రంగాలలో గత శతాబ్దమున భారత దేశమునందు దిగ్దంతులవంటి మేధావులు మహానాయకులు జన్మించి, దేశ చరిత్రను నిర్మాణము గావించినారు. సరిగా యిప్పటికి నూరు సంవత్సరాలకింద అనగా 1861 సంవత్సరమున యిటువంటి మహాపురుషులు కొందరు జన్మించినారు. వీరిలో ముగ్గురిని ప్రత్యేకముగా పేర్కొనవలసి యున్నది. మొదటి యిద్దరు సాహిత్య రాజకీయ రంగాలలో సార్వభౌములుగా ప్రకాశించిన రవీంద్ర, మోతీలాలులు. ఈఉభయులు ఒకేరోజు అనగా మేనెల 7 వ తేదీనాడు జన్మించుట ప్రకృతి విచిత్రములలో నొకటి. తరువాత కొన్ని నెలలకు అనగా నిన్నటిరోజు ఆగస్టు నెల రెండవ తేదీనాడు వైజ్ఞానిక రంగమునకు సమ్రాట్టైన ఆచార్య ప్రఫుల్ల చంద్రరేగారు జన్మించి యుండిరి.

ప్రఫుల్ల చంద్రరే శ్రీమంతుల యింట జన్మించలేదు. నిజానికి ఆయన సాధారణ కుటుంబమున జన్మించి, తరువాత అభివృద్ధికి వచ్చి యెంత ఆర్జించినప్పటికిని యావజ్జీవితమును సాధారణ [illegible] గడిపిన పవిత్రశీలుడు. [illegible] ప్రఫుల్ల చంద్రు [illegible]లోను, ఆంగ్ల [illegible]లించి ప్రావీ [illegible]డినవి, [illegible]దేశ [illegible]

ప్లవ సం॥ ఆషాఢ బ॥ అష్టమి తె. 5-5 ఆశ్విని ఉ.9-31 ఉ.శే.వ. 7-17 వరకు రా. వ. 7-21 మొ: 8-58 వరకు (శాలివాహన శకము: 12-5-1883) 8-8-1961 గురువారము

"పరమాత్ముని నారాయణుఁ జిరంతనుని భక్తి శేముషీ నిష్ఠాస్వీకరణైకాయనుని నమస్కరణంబునఁ దలఁతు నతుల షడ్విధ భూతిన్."

— భారతము (శాంతి)

పరమాత్ముని నారాయణుఁ జిరంతనుని భక్తి శేముషీ నిష్ఠాస్వీకరణైకాయనుని నమస్కరణంబునఁ దలఁతు నతుల షడ్విధ భూతిన్."

— భారతము (శాంతి)

ప్రఫుల్ల చంద్రరాయ్ దూరదృష్టి ప్రత్యేకముగా ప్రశంసింపదగినది. నవభారత నిర్మాణమును గూర్చి ఆయన యేమేమి స్వప్నములు గాంచెనో కాని, ఆ స్వప్నములలో కొన్ని యీనాడు మన యెదుట సత్యములుగా నున్నవి. ఇప్పటికి అరువది సంవత్సరాల క్రింద అనగా 1901 సంవత్సరమున ఆయన మన దేశములో ఆధునిక ఔషధాల ఉత్పత్తి ఆవశ్యకతను గుర్తించి, బెంగాల్ కెమికల్ అండ్ ఫార్మసెటికల్ సంస్థను స్థాపించినారు. ఆ సంస్థ యీనాడు మన దేశములోని ఔషధ నిర్మాణ సంస్థలలో ఉత్తమ సంస్థగా రూపొంది, మనము యీనాడు ప్రణాళికాబద్ధముగా దేశ అవసరాలకొరకు దేశ శ్రేయస్సు కొరకు అడుగులు గావించుచు పారిశ్రామిక కార్యక్రమాలకు మార్గదర్శకముగా నున్నది. దేశాభ్యుదయమునకు వైజ్ఞానికాభివృద్ధి ముఖ్య ప్రాతిపదికయని నిర్ణయించి, ఆనాడు ఆయన ప్రారంభించిన కృషి యీనాడు మనకు ఆదర్శ పాత్రమై యున్నది. ఈ విధముగా నవభారత నిర్మాతలలో ఆచార్య ప్రఫుల్ల చంద్రరేకు మహోన్నతమైన స్థానము కలదు.

ప్రఫుల్ల చంద్రరే నిష్కళంక దేశభక్తుడు; జాతీయ వాది; ఆయన సమకాలికులలో అనేకులవలె ఆనాటి ఇంగ్లీషు ప్రభుత్వమునకు ఆయన జోహారు లర్పించలేదు. ఆయనకు సన్నిహితులైన కొందరు మిత్రులలో ముఖ్యులైన జగదీశచంద్ర, రవీంద్రులవలె ఆయన సర్వదా జాతీయ ఉద్యమాలపట్ల సానుభూతి కలిగి, వానిని బలపరచుచుండిన సత్యమును ప్రత్యేకముగా గమనించవలసి యుండును. ఆయన ఆజన్మాంతము బ్రహ్మచారిగా జీవితము గడిపినారు. వైజ్ఞానిక కృషిలో పరిశోధనోద్యమములో నిమగ్నులైన ఆయనకు వివాహ సమస్య జ్ఞప్తికి గూడ రాలేదేమో! తన ఆర్జనంతయును కలకత్తా విశ్వవిద్యాలయానికి, సైన్సు కళాశాలకు సమర్పించి కేవలము జీవితములోని కనీస అవసరాలకు కావలసిన డబ్బును మాత్రమే తనకొరకు ఉపయోగించుకొనిన ఋషీశ్వరుడు ఆచార్య ప్రఫుల్ల చంద్రరాయ్. త్యాగము, విజ్ఞానము, జాతీయత ముప్పిరిగొనిన ఆయన జీవితము సర్వవిధాల ఆదర్శ పాత్రమైనది.

చంద్రరాయ్ తన అభిమాన శాస్త్రమైన రసాయన శాస్త్రములో డాక్టరేటును సంపాదించి, అపారమైన పరిశోధన గావించి ఉత్తమమైన పరిశోధనాగారమును నెలకొల్పి, అనేక ప్రామాణిక గ్రంథాలనురచించి, విజ్ఞాన ప్రపంచమునకు ఆదర్శ పాత్రుడైన సత్యమును భారత దేశచరిత్రలో సువర్ణాక్షరములతో లిఖింపవలసి యుండును. చిన్నతనముననే అలవడిన యీ త్యాగబుద్ధి, విజ్ఞాన పిపాస, దేశ శ్రేయస్సుకు జీవితమును అంకితము గావించవలెనను ఆకాంక్ష, ఆజన్మాంతము ఆయన ప్రత్యేకతలై యుండెను.

[illegible] ఇల్లెందు మునిసిపాలిటీ [illegible] అప్పు దరఖాస్తు

[illegible] హైద్రాబాద్, ఆగస్టు 2 [illegible]ను నిర్మించుటకు రాష్ట్ర [illegible]. 25వేలు ఋణమివ్వ [illegible] ప్రభుత్వాన్ని ఇల్లెందు [illegible]టి అభ్యర్థించింది.

కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోపై అసంపూర్తి చర్చ

సెప్టెంబర్ 15 లోగా సిద్ధం కానున్న వైనం

న్యూఢిల్లీ, ఆగస్టు 2

భావనగర్ సమావేశంలో ఆమోదించబడిన సిద్ధాంతాల ప్రాతిపదికపై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోను తయారుచేయు విషయంలో వివరాలను చర్చించేందుకై అఖిలభారత కాంగ్రెస్ కమిటీ మానిఫెస్టో ఉపసంఘం నిన్నప్రధాని ఐపలో ఒకగంట పాటు సమావేశమైంది.

సెప్టెంబర్ 15 వరకు ఉపసంఘం మానిఫెస్టోను సిద్ధంచేయగలదని భావించబడుచున్నది. అక్టోబర్ మొదటివారం మధురైలో జరుగు ఎ.ఐ.సి.సి.సమావేశందీనినిపరిశీలిస్తుంది.

ప్రణాళికద్వారా అభివృద్ధి, సాంఘికసేవల ప్రత్యేకంగా షెడ్యూల్డ్ కులాలు, తెగలకు విస్తృతీకరణ, 6-11 మధ్య పిల్లలకందరికీ విద్య, అల్పసంఖ్యాకులకు రక్షణము, జాతీయ సమైక్యత మానిఫెస్టో ముఖ్యాంశాలుగా వుంటాయని తెలిసింది.

సబ్-కమిటీ సభ్యులు శ్రీ చవన్, శ్రీ సుబ్రహ్మణ్యం నేటిసమావేశంలో పాల్గొనందున వివరంగా చర్చజరగలేదు. ఉపసంఘ చర్చలో ప్రధాని శ్రీ నెహ్రూ, శ్రీ ఎస్. నంజీవరెడ్డి, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ యు. ఎన్. ధేబర్, గుల్జారీలాల్ నందా పాల్గొన్నారు.

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి రేపుసమావేశమై ఎన్నికల యేర్పాట్లను గూర్చి చర్చిస్తుంది. కొందరు సీనియర్ సభ్యులు రేపటిసమావేశానికి హాజరగుటలేదు. కనుక గతఎన్నికల్లో ఓడిన నియోజకవర్గాలలో పోటీ చేయుటకు రాష్ట్రాలు తయారు చేసిన లిస్టులను పరిశీలించుట జరుగదు. ఇంతవరకు మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మాత్రమే అట్టిలిస్టులను అందజేశాయి.

1965-66లో మలేరియా దేశంలో అతరించటం తథ్యం

మలేరియా నిర్మూలన కార్యక్రమ శాఖడైరెక్టర్ ఆశాభావం

బెల్లూరు, ఆగస్టు 2

భారతదేశంలో మలేరియా (మన్యజ్వరం) వ్యాధి, 1965-66 సంవత్సరంనాటికి పూర్తిగా నిర్మూలించబడగలదన్న ఆశాభావాన్ని మలేరియా నిర్మూలన కార్యక్రమ శాఖ డైరెక్టర్ డా. ఎ. పి. రాయ్ యిక్కడ వ్యక్తంచేశారు. దీనికై గడువును నిర్ణయించటం సరిహద్దు దేశాలలో యీ వ్యాధిని తొలగించుటకై జరిగేకృషిపై ఆధారపడి వుంటుందన్నారాయన.

గత నెల 28న డా॥ రాయ్ నెల్లూరుజిల్లా మీదుగా మద్రాసు వెళ్తూ మార్గమధ్యలో యీ జిల్లాలో యీ విషయంలో జరిగిన కృషిని పరిశీలించుటకు యిక్కడకొన్ని గ్రామాలను పరిశీలించారు.

మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రపంచస్థాయికి చెందిన బృహత్తర ప్రజారోగ్య కార్యక్రమని, యీ దేశంలో 390 యూనిట్లుపనిచేస్తున్నాయన్నారాయన. ఈరాష్ట్రంలోనే 33 యూనిట్లు వున్నాయనిఆయన చెప్పారు. వీటినిర్వహణక్రింద ఒక వందకోట్లు వెచ్చించబడ్డాయని అన్నారు.

కళాశాల విద్యార్థుల సమ్మె నిలుపుదల

చేసినట్లు ఉన్నతాధికార సంఘ నాయకుల ప్రకటన

హైద్రాబాదు, ఆగస్టు 2

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు ఉన్నతాధికార సంఘ అధ్యక్ష కార్యదర్శులు కళాశాల విద్యార్థులసమ్మెను నిలుపుదల చేసినట్లు సంయుక్తంగా ఒక ప్రకటనచేశారు.

ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ప్రాంతాలకు చెందిన కళాశాలలో చదివే విద్యార్థులకు తదితరులకు సమ్మెను విరమించి కళాశాలల తరగతులకు హాజరుకావలసిందని ప్రకటన విజ్ఞప్తి చేయబడినది. విద్యార్థులంతా ఐక్యతను పాటించాలని కోరుతూ ప్రభుత్వం యూనివర్సిటీకి ఆర్థిక స్తోమత కల్పించగలదన్న ఆశాభావాన్ని ఉభయులు వ్యక్తంచేశారు.

భార్యస్వాధీనంకొరకు కోర్టులో కేసు

అలహాబాద్, ఆగస్టు 2

మధ్యప్రదేశ్ లోనిపాట్నా వాణిజ్య కళాశాలయొక్క 60 సంవత్సరాల ప్రొఫెసర్ శ్యామశాఖ అను 24సంవత్సరాల తన భార్యను కొందరు అక్రమంగా నిర్బంధించారని ఆమెనుతమకు అప్పగించవలసినదిగా అలహాబాద్ హైకోర్టులో కేసుపెట్టాడు.

పి. సి. రే శతజయంతి

ప్రత్యేక తపాలా బిళ్ళ

న్యూఢిల్లీ, ఆగస్టు 2

కీ. శే. ఆచార్య పి. సి. రే శతజయంతి సందర్భముగా, ఆయనస్మారకార్థము నేడు జారీచేసే ప్రత్యేక తపాలా బిళ్ళపై దేశములో వివిధ ప్రాంతాలలో 17 కేంద్రాలలో ప్రత్యేక తొలిరోజు ముద్రలు వేస్తారు.

ఆ కేంద్రాలివి: అలహాబాదు, బొంబాయి, కలకత్తా, కటక్, న్యూఢిల్లీ, హైదరాబాదు, కర్నూలు, జయపూర్, లక్నో, మదరాసు, నాగపూర్, పాట్నా, షిల్లాంగ్, సిమ్లా, అహమదాబాద్, బెంగుళూర్, తిరువనంతపురం.

ఈ సందర్భముగా జారీచేయబడే 15 నయాపైసల తపాలాబిళ్ళ బూడిద రంగులో 3.342.28 సెం.మీ. సైజులో వుంటుంది.

కలకత్తా, హైదరాబాదు, లక్నో, పాట్నా, పూనా, బెంగుళూరు, వరదాని, రాజకోట, చండీఘర్, మధురై, ఉదకమండలం, అలహాబాదు, కటక్, కర్నూలు, మదరాసు, షిల్లాంగ్, నాసిక్ రోడ్డు, మైసూరు, కాన్పూరు, భోపాల్, శ్రీనగర్, కోజికోడ్, బొంబాయి న్యూఢిల్లీ, జయపూర్, నాగపూర్, సిమ్లా, అహమదాబాద్, ఆగ్రా, జబల్ పూర్, అంబాలా, తిరుచిరపల్లి తిరువనంతపురం, మంగళూరు, బెల్గాం, జలంధర్, పుదుచ్చేరి, బరంపురంలలోని పోస్టాఫీసులలోనూ, తపాలాబిళ్ళల విక్రయ కేంద్రాలలోనూ యీ తపాలాబిళ్ళను ఆనాడే అంటే 1961 ఆగస్టు 2వ తేదీన విక్రయిస్తారు. ఇతర పోస్టాఫీసులకుకూడా యీ తపాలా బిళ్ళను ఆ తరువాత సప్లయి చేస్తారు.

పైపోస్టాఫీసులలోనే కవర్, పై. ఖరీదు చేసే తొలిరోజు కవర్లనుకూడా విక్రయిస్తారు.

"సాంఘికాభివృద్ధికికృషి చేయడం చరిత్ర ఉపాధ్యాయుల విధి"

అమెరికన్ చరిత్రకారుని అభిప్రాయం

మద్రాసు, ఆగస్టు 2

గతములో జరిగిన చారిత్రిక సంఘటనలను తనతోటి ప్రజల ప్రయోజనార్థము వ్యాఖ్యానించి చెప్పడం చరిత్రకారుని విధి అని, అమెరికన్ చరిత్రకారుడు డా॥ ఎడ్వర్డు ఎంగర్ ఇక్కడ తెలిపారు. సమాజానికి సుస్థిరత, సమన్వయ పరిజ్ఞానము కలిగేలాగ భూత వర్తమాన సంఘటనలకు చరిత్రకారుడు లంకె కల్పగలగాలని కూడా ఆయన్న చెప్పారు.

"సమాజములోని పరిస్థితులను చరిత్రకారుడు నిష్పాక్షిక దృష్టితో పరిశీలిస్తుండాలి.

అమెరికా సమాచార కార్యాలయములోని లిటిల్ థియేటర్ లో ఆయన "చరిత్రబోధ, పరిశీలన" అనే అంశము మీద ఉపన్యసిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"ఒక దేశము యొక్క మహత్తర చరిత్రవల్ల దానికి కొంతవరకు నిరాఘాటమైన జీవితము, సుస్థిరత సంప్రాప్తించాలి. ఇద్విధంగా చరిత్ర వల్ల ఆ దేశ ప్రజలకు వివేకము, పరిపక్వత లభించాలి. చరిత్రకారుడు తన పరిశీలక దృష్టివల్ల, పరిశోధన వల్ల ఇతరుల ప్రయోజనము కోసము గత చరిత్రను కళ్ళకు కనిపించేట్టు చేయాలి".

మద్రాసులోని కాలేజీల శాలూకు పదిహేను మంది చరిత్ర అధ్యాపకులు ఈ గోష్ఠికి హాజరయ్యారు. ప్రఖ్యాత దక్షిణ భారత చరిత్రకారుడు డా॥ నీలకంఠశాస్త్రి కూడా సభకు హాజరయ్యారు.

చరిత్ర అధ్యాపకుల కార్యకలాపాలు ఎలా ఉండాలో డాక్టరు ఎంగర్ చర్చిస్తూ ఇలా అన్నారు: "చరిత్రను బోధించడములోను, పరిశోధించడములోను సముచితమైన సమన్వయము ఉండాలి. కేవలము పరిశోధనలోనే నిమగ్నుడయిపోయిన చారిత్రికాచార్యుడు విద్యార్థులకు బోధించడములో అశ్రద్ధచేసే ప్రమాదము ఉన్నది.

ఏమైనప్పటికి, విద్యార్థులకు చక్కగా బోధించే ఆచార్యుడు పరిశోధనలు జరపడము కూడా చాలా అవసరము. కొందరు చక్కని అధ్యాపకులు తమ పరిశోధన కార్యకలాపాలలో అభ్యుదయకర విషయాలు కానరాని కారణముచేత వారిలో ఆ బోధనా శక్తి కుంటుపడటము గమనించాను.

మూడవ ప్రణాళికలో పారిశ్రామిక వాడలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2

మూడవ పంచవర్ష ప్రణాళికాకాలములో ఐదువందల పారిశ్రామిక వాడలు మన దేశములో ఏర్పరచబడగలవని బహుశః ఈసంఖ్య రెండింతలు చేయబడవచ్చని కేంద్ర పరిశ్రమల మంత్రి మసుభాయిషా ఇక్కడ తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవాలు

దేశీయాంగ మంత్రిత్వశాఖ సర్క్యులర్

న్యూఢిల్లీ, ఆగస్టు 2

ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో - ఆగస్టు 15 న - నిర్వహించవలసిన కార్యక్రమాలను, వేడుకలను గురించి కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ రాష్ట్రాలకూ, యూనియను ప్రాంతాలకూ ఒక లేఖలో సూచించింది. ఆ లేఖలో యిలావుంది:

పాఠశాలలలోనూ, కళాశాలలలోను జాతీయ గీతాలాపనతో సహా ప్రత్యేక ఉత్సవాలను ఏర్పాటు చేయాలి. ఢిల్లీలో సైనిక కవాతు వుండదు. రాష్ట్రప్రభుత్వాలు, యూనియను ప్రాంతాలూ ప్రాంతీయ సేనాధిపతులను, ఉపప్రాంతీయ సేనాధిపతులతో సంప్రతించి సైనిక కవాతులను ఏర్పాటు చేయవచ్చును.

ఢిల్లీలో ఎర్రకోటలో జరిగే ఉత్సవాలలో ప్రధానమంత్రిచే పాయుధ దళాలు, పోలీసు బలాలు యిచ్చేసైనిక వందన స్వీకరణ, జాతీయ పతాకావిష్కరణ, ప్రధానమంత్రి ప్రసంగము, జాతీయ గీతాలాపన వుంటాయి.

లోగడవలెనే దేశమంతటాఆరోజు శలవు దినం. ఆగస్టు 15 మధ్యాహ్నం రాష్ట్రపతి భవనంలో దూత్య ప్రతినిధులకు తేనీటి విందు జరుగుతుంది.....—

బిహార్‌లో కలరా వ్యాధి

1367 మంది మృతి

పాట్నా, ఆగస్టు 2

బిహార్ లో 1 367 మంది కలరా వ్యాధితోకిమరణించారు. ఈవారంలో కలరా వ్యాధి వల్ల మరణించిన వారి సంఖ్య 201. ఈరాష్ట్రములోని 17 జిల్లాలలో ఎనమిదింట కలరా వ్యాధి వ్యాపించినది. అవి పాట్నా, గయ, షాహాబాద్, ముజఫర్ పూర్, దర్భాంగ, మాంఘీర్, సరన్, భాగల్పూర్.

అస్సాం రాష్ట్రంలో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీలు

ఓటర్ల పట్టికలను అనుసరించి జనాభా మదింపు

షిల్లాంగ్, ఆగస్టు 2

ఓటర్ల పట్టికల ననుసరించి ముస్లిం జనాభాను లెక్కించడము ద్వారా అస్సాం ప్రభుత్వము తమ రాష్ట్రములోకి ఎంతమంది ముస్లింలు అక్రమముగా వచ్చింది లెక్క కడుతున్నది. తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో గల అస్సాం రాష్ట్రములోని గోపాల్ పారా జిల్లాలో ఈ విధంగా తనిఖీ చేయడము జరిగింది. అక్కడ గొప్పగా ముస్లిం జనాభా పెరిగినట్టు ఏమీ కాన్పించలేదు.

సర్వసేవా సంఘ రాష్ట్రశాఖ

జిల్లా కన్వీనర్ల నియామకం

హైద్రాబాదు, ఆగస్టు 2

అఖిలభారత సర్వసేవా సంఘం తీర్మానము ననుసరించిఆంధ్రప్రదేశము నందంతటికి ఓటర్ల సంఘం గత మాసములో శ్రీ సాధు సుబ్రహ్మణ్యంగారి నాయకత్వాన విజయవాడ సమావేశమునందు ఏర్పాటు గావించబడియుండుట పాఠకులకు విదితమే. ఆతదనంతరము వారు రాష్ట్రములోని ఆయా జిల్లాలలో పర్యటనగావించి కొంతమంది ప్రముఖులు కార్యకర్తలతో చర్చించినపిదప జిల్లాల స్థాయిలో ఓటర్ల కౌన్సిళ్ళను ఏర్పాటు చేయుట తమ అభిమతమని తెలియజేసిరి. ఈ పరిస్థితులను గమనించి కార్యక్రమాన్ని ఉద్ధృతంగా ముందుకు సాగించే నిమిత్తమై క్రింద తెలుపబడిన ప్రముఖులతో శాశ్వాలిక జిల్లా వారి ఓటర్ల కౌన్సిళ్లను ఏర్పాటు చేయుటకు కన్వీనర్లుగా ఎన్నుకొనిరి.

కన్వీనర్లతో సంప్రదింపులు జరిపిన పిదప ఆయా జిల్లాలలో గల ప్రముఖులను సమావేశపరచి జిల్లా కౌన్సిళ్ళ నిర్మాణమును ముమ్మందు జేయగలరని రాష్ట్ర ఓటర్లు కౌన్సిల్ కార్యాలయము తెలియ జేయుచున్నది.

జిల్లాలవారీగా కన్వీనర్లు

కృష్ణా, ఎర్నేని సూర్యనారాయణ, గుంటూరు వజ్రాల వెంకటరెడ్డి, నెల్లూరుఎన్. బాలకృష్ణారెడ్డి, చిత్తూరు బి. వెంకట కృష్ణయ్య, అనంతపురం యం. నరసింహాచారి, కడప బి. చెన్నప్ప, కర్నూలు దుర్నాల వెంకటరత్నం, శ్రీకాకుళం మల్లిపెద్ది కృష్ణమూర్తి, విశాఖ గెడ్డం సన్యాసిరావు, తూర్పుగోదావరి మేచూరి సూర్యనారాయణ, పశ్చిమగోదావరి ఆలూరి లక్ష్మీనారాయణ, మెదక్ రాజేశ్వరరావు జోషి, కరీంనగర్ బి. వెంకటరామారావు, ఆదిలాబాద్ కొల్లి పురుషోత్తమరావు, వరంగల్ తిరుపతిరెడ్డి, నల్గొండ గాంధీమాడిశ్యారావు, నిజామాబాద్ వి.కె. రెడ్డి, మహబూబ్ నగర్ సురభి శేషశర్మ, ఖమ్మం చావా వెంకటకోటయ్య, హైద్రాబాదు దిడ్డిగ సత్యనారాయణ.

సర్వీసు రెగ్యులరైజుకాని జూనియరు ఇంజనీర్లు, సూపరువైజర్లు

రాష్ట్రములో 751 మంది వున్నారని శాసనసభలో పబ్లిక్ వర్క్సుమంత్రి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 2

751 మంది జూనియర్ ఇంజనీర్లు మరియు సూపర్ వైజర్లు తమ అసలు డాక్యుమెంట్లను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషనుకు అందజేయనందున వారిపేర్లను కమీషను ఆంధ్రప్రదేశ్ గజెటులో ప్రచురించలేదని, అందువల్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేయుటకు వీలులేక పోయిందని నేడు రాష్ట్రశాసనసభలో శ్రీ పి. రాజగోపాల్ నాయుడు ప్రశ్నకు సమాధానమిస్తూ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు వెల్లడించారు.

1961మార్చి1వరకు8574గురుజూనియర్ ఇంజనీర్లు మరియుసూపర్ వైజర్లు రాష్ట్రములో పనిచేయుచున్నారని, అందు 2880 మంది ఆంధ్రలోను 1194 గురు తెలంగాణలోను యున్నారని, వారిలో కొందరు 1956 నవంబరు 1 తర్వాత ఉద్యోగములో ప్రవేశించారని, అట్టివారు పబ్లిక్ సర్వీస్ కమీషనుచే ఎంపిక చేయబడిన తరువాతనే రెగ్యులరైజ్ చేయబడతారని మంత్రి చెప్పారు. ఇంతవరకు ఆంధ్రలో 1065 గురి యొక్కయు, తెలంగాణలో 219 గురి యొక్కయు సర్వీసులు రెగ్యులరైజు చేయబడినవి.

ఆంధ్రలో 461మంది, తెలంగాణలో 261 మంది అసిస్టెంటు ఇంజనీర్లున్నారని అందు మొత్తం 195గురి సర్వీసులు రెగ్యులరైజ్ చేయబడినాయని కూడ మంత్రి తెలిపారు. ఆంధ్రలో యింకా రెగ్యులరైజ్ చేయబడవలసిన వారి సంఖ్య 879. అందు 123 గురు ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వమే ప్రమోట్ అయినవారు. వారిసర్వీసుల రెగ్యులరైజేషన్ కొరకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుచున్నవి. మిగతా అసిస్టెంట్ ఇంజనీర్లు 1 నవంబర్ 1956 తరువాత ఉద్యోగములో చేరిన వారు కనుక ప్రభుత్వము కామన్ ప్రొబేషన్ లిస్టు నామోదించిన తరువాతనే రెగ్యులరైజ్ చేయబడతారని మంత్రి చెప్పారు.

తెలంగాణలోనున్న 261మంది అసిస్టెంటు ఇంజనీర్లలో 118గురు నవంబర్ 1, 1956కు పూర్వము నేరుగా నియమింపబడినవారున్నారు. నవంబర్ 56కు పూర్వము పబ్లిక్ సర్వీస్ కమీషన్ నేరుగా నియమింపబడిన 18 గురు ఎ. ఇ. ల విషయమై ప్రభుత్వముతో సంప్రదింపులు జరుగుచున్నవి. మిగతా 185 గురు ఆంధ్రప్రదేశ్ యేర్పడిన తరువాతనే నియమింపబడ్డారు. వారి విషయము కూడ కామన్ ప్రొబేషన్ లిస్టు ఆమోదింపబడిన తరువాతనే పరిశీలింపబడుతుందని శ్రీ అల్లూరి చెప్పారు.

ఆంధ్రలో నున్న 142 గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లలో 68 గురి యొక్కయు తెలంగాణలోని 48గురిలో 42గురి యొక్కయు సర్వీసులు రెగ్యులరైజ్ చేయబడినాయి. సూపరింటెండింగ్ ఇంజనీర్ల విషయములో ఆంధ్రప్రాంతమున 12 గురిలో 3 గురి యొక్కయు, తెలంగాణలో 11గురికి గాను 8గురి యొక్కయు సర్వీసులు రెగ్యులరైజ్ అయినాయి. చీఫ్ ఇంజనీర్లు 7గురిలో ఒకరు తప్ప అందరూ రెగులరైజ్ చేయబడ్డారు.

పి. డబ్ల్యు. డి. శాఖలో వివిధ స్థాయిల్లో 1957-58లోను, 58-59 లోను, 59-60లోను, 60-61లోను పనిచేయుచున్న ఇంజనీర్ల సంఖ్యను కూడ మంత్రి తెలియజేశారు.

పోర్చుగీసు వలసతత్వాన్ని వెంటనే యెదుర్కొనటము అవసరం

శ్రీమతి అరుణా ఆసఫలీ సలహా

జునాఘడ్, ఆగస్టు 2

పోర్చుగీసు వలస ప్రాంతాలుగా చలామణి అవుతున్న భారతదేశపు సరిహద్దులలోని గోవా డయ్యూ డామన్ ప్రాంతాలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యములు కల్పించుటకై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొనునట్లు ప్రజలు ప్రభుత్వాన్ని ఒత్తిడిచేయాలని, దేశంలోని పోర్చుగీసు స్థావరాల జాతీయవిమోచన సోద్యమ సంఘ అధ్యక్షురాలు శ్రీ అరుణా ఆసఫలీ నిన్న యిక్కడ అన్నారు.

భారతదేశం స్వతంత్రమై 14 ఏండ్లు గడిచినా పరాయి దేశపాలనలో యీ ప్రాంతాలు మ్రగ్గుతుండటం దురదృష్టకరమని ఆమె పేర్కొన్నారు.

శ్రీమతి అరుణా ఆసఫలీ పోరాష్ట్రంలోని డయ్యూప్రాంతంలో పర్యటనచేసి వచ్చినతర్వాత యిక్కడ ఒక సభలోమాట్లాడుతూ యీఅభిప్రాయాలను వ్యక్తంచేశారు. సామ్రాజవాదాన్ని రూపుమాపుటకు అహింసాంతటా ఉద్యమము సాగుతోందని యీ సమయంలోనే పోర్చుగీసు వలసతత్వాన్ని యెదుర్కొనుటకు భారతదేశం సంసిద్ధంకావాలన్న అభిప్రాయాన్ని ఆమె వెల్లడించారు.

నీటివనరుల వినియోగ పద్ధతులు

భారతీయుల ఆశ్చర్యం

డేవిస్ (కాలిఫార్నియా), ఆగస్టు 2

ప్రస్తుతం అమెరికాలో వ్యవసాయ క్షేత్రాలను సందర్శిస్తూ పర్యటిస్తున్న పదకొండు మంది భారతకర్షక నాయకులు డ్రెయినేజ్ నీళ్ళను పదే పదే చేలకు పెట్టే పద్ధతి తెలిసి తేటలతో కూడుకొన్నదని మెచ్చుకొన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లోని ఫతేపూర్ జిల్లా నుంచి (ఇండియా) వచ్చిన శ్రీ విషన్ మాన్‌సింగ్ ఇండియాలో భూసార రక్షణ కార్యకలాపాల్లో చాలా పాటు పడుతుంటారు. అమెరికాలో పంట కాల్వల నీటిని బహుళ ప్రయోజనాలకు వాడుకొనే పద్ధతులు చూచి ఆయన ఆశ్చర్యపోయారు.

"ఒక సారి ఉపయోగమై పోయిన నీటిని అమెరికాలో వృథా పోనీయడము లేదు" అని అన్నారాయన. "అదే నీటిని రెండు సార్లు, మూడు సార్లు, నాలుగుసార్లు కూడా వాడుతున్నారు".

ధాన్యాదులను గురించి ప్రయివేటు సంస్థలు, కంపెనీలు జరుపుతున్న పరిశోధనలు చూచి శ్రీ మాన్ సింగ్ ఆశ్చర్యపడ్డ

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయము

తేది: 1-8-61

దిగువ వ్యవహారములకై చర్చించుటకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశమును దారుషఫా మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 1961 ఆగస్టు 28 తేదీ సోమవారం సాయంత్రం 3-00 గం. జరుపబడును.

1. 1961 జులై 31 తేదీ సభా చర్యల ధృవీకరణ.
2. ప్రశ్నలు.
3. మేయర్ ఎన్నిక.
4. డిప్యూటీ మేయర్ ఎన్నిక.
5. స్టాండింగ్ కమిటీ తీర్మానం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టము యొక్క 261 (ఎ) (బి) సెక్షన్‌లో ఆస్తిపన్ను మార్పుపై డ్యూటీ-పన్ను రేటు హెచ్చింపు.
6. ఆరోగ్య కమిటీ తీర్మానం చిల్కలగూడలోని మహమ్మదీయుల శ్మశానము ప్రస్తుతముగల ఇండ్లకు సమీపమున వున్నట్టి కొంత భాగము శ్మశాన వాటికను మూసివేయుట.
7. కార్పొరేషన్ వివిధ కమిటీల సమావేశములు, వాటి తనిఖీలు సూచనలు, ప్రభుత్వ ఉత్తర్వు ఎమ్. ఎస్. నెం. 582 తేది. 11-4-61 గురించి హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నుండి జవాబు.
8. ఆగాపురా చార్‌కందిల్ నుండి దర్గాయూసఫీన్ చౌరస్తా వరకుగల రోడ్డుకు అంజద్ రోడ్ అని పేరుపెట్టుటకు శ్రీ సయ్యద్ సిరాజుద్దీన్ మున్సిపల్ కౌన్సిలర్ తీర్మానం.
9. ఆజంపురాలో "అంజద్ హాల్" అని ఒక హాలు నిర్మాణము గురించి శ్రీ మీర్జాజామైల్ అహమద్ బేగ్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
10. ఫీల్ ఖానారోడ్డుపై పెద్ద వాహనముల నడుపుట నిషేధము గురించి శ్రీ మువ్వా హనుమంతరావు మున్సిపల్ కౌన్సిలర్ తీర్మానం.
11. అన్ని ప్రజాహిత గ్రంథాలయములకు "కౌన్సిలర్స్ ఆఫ్ హైదరాబాద్" అను పుస్తకమును పంచిపెట్టుట గురించి శ్రీ సయ్యద్ మంపోద్దీన్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
12. ఔట్‌పైడ్ యాకుత్‌పుర మార్కెట్ నిర్మాణము గురించి శ్రీ మహమ్మద్ అహమద్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
13. హైదరాబాద్ సికింద్రాబాద్‌లనుండి జంతువుల లివర్ల ఎగుమతి చేయుట నిలిపివేయుటకు శ్రీ మహమ్మద్ అహమద్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
14. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గౌరవనీయ మేయర్‌కు మున్సిపల్ బంగ్లా యేర్పాటుకు శ్రీ జి. గండయ్యయాదవ్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
15. ఆజాద్ పార్కువద్దగల నీళ్ళ కుండీలో పడి మరణించిన బాలిక శకుంతల తల్లి దండ్రులకు నిధి మంజూరుగురించి శ్రీ ఖాజా అలీ మున్సిపల్ కౌన్సిలర్ తీర్మానం.
16. పాత పట్టణ ప్రాంతములలో పారిశుద్ధ్యాల యేర్పాటుకు ప్రభుత్వము నుండి సహాయం పొందుటకు శ్రీ మహమ్మద్ అహ్మద్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
17. బేగంపేట బస్తీలు నగరములో తగిన ప్రదేశమున సెక్రెటేరియట్ భవన నిర్మాణముగురించి శ్రీ సయ్యద్ అహమద్ మున్సిపల్ కౌన్సిలర్ తీర్మానం.
18. పాత పట్టణ ప్రాంతములలో 1962-63 నుండి ప్రతి సంవత్సరము రు. 50,000 నిర్మాణపు పనుల యేర్పాటుకు శ్రీ మహమ్మద్ అహమద్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
19. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పర్యవేక్షణక్రింద నిర్బంధ విద్యా విధానములో ప్రతి నియోజకవర్గములోను ప్రాథమిక పాఠశాలలప్రారంభించుటకు శ్రీ షేక్ మహమూద్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
20. గృహ పథకముల అభివృద్ధి ప్రదేశము గురించి వర్కుస్-సప్లయి మంత్రితో సమాలోచనగురించి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నోటు.
21. స్టాండింగ్ కమిటీ తీర్మానం: సికింద్రాబాద్‌లో బాలుర చర్మవ్యాధుల ఆస్పత్రి గురించి.
22. స్టాండింగ్ కమిటీ తీర్మానం: వాకర్ చౌస్, మహమూద్‌గూడ, చిల్కలగూడ, పద్మారావు నగర్లకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ "ఇ" మెయిన్ మ్యాన్ హోల్ 28 నుండి 52 డ్రెయినింగ్‌ల విస్తీకరించుట.
23. స్టాండింగ్ కమిటీ తీర్మానం: చింతల్ బస్తీలోని మున్సిపల్ స్థలమును శ్రీ విజయ్‌కుమార్‌కు అమ్ముటగురించి.
24. స్టాండింగ్ కమిటీ తీర్మానం: జాతీయ పురోభివృద్ధి వార్షిక సమావేశము మరియు జాతీయపురోభివృద్ధి వార్షిక సమావేశము మరియు జాతీయ పురోభివృద్ధికి రాష్ట్ర మంత్రుల సమావేశము 1961 జూలై 13 నుండి 18 వ తేదీవరకు జూబ్లీహాల్ హైదరాబాద్‌నందు జరిగిన వాటికి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌చే ప్రతినిధుల ఆహ్వానము. ఖర్చుల మంజూరీ కోరుట.
25. స్టాండింగ్‌కమిటీ తీర్మానం: పార్ట్ II పథకంక్రింద హైదరాబాద్‌లో కుష్ఠు రోగుల కుష్ఠు ఉద్యమం— హైదరాబాద్ కార్పొరేషన్ వాటా 50% అనగా రు. 45,000/- అడ్‌హాక్ గ్రాంటు కోరుట గురించి.
26. హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ లైసెన్స్, మార్కెట్, కసాయి దుకాణముల శాఖలను అసెస్సర్, కలెక్టర్ నుండి ఆరోగ్య వైద్యాధికారికి మార్పుచేయుట ఉత్తర్వుల గురించి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నోటు.
27. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్- పూనా, బెంగుళూరు కార్పొరేషన్లకు అధ్యయన పర్యటన- ప్రభుత్వ ఉత్తర్వు గురించి హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నోటు.
28. ఆస్తిపన్ను- రేట్లు-పెంచుటకు- స్లాబ్ పద్ధతి- సూచన గురించి హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నోటు.
29. నగరముయొక్క పారిశ్రామికాభివృద్ధి కొరకు చర్యల గైకొనుటకు ప్రభుత్వమును కోరుటకు శ్రీ జహేందర్ అలీఖాన్ అఫ్‌సార్, మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
30. ఉస్మానియా యూనివర్సిటీచే హెచ్చింపబడిన బోధనా రుసుము రద్దుపరచుటకు శ్రీ జహేందర్ అలీఖాన్ అఫ్‌సార్ మున్సిపల్ కౌన్సిలర్ తీర్మానం.
31. ఉస్మానియా యూనివర్సిటీ అధికారులచే హెచ్చింపబడిన బోధనా రుసుము రద్దుకొరకు శ్రీ దేవేందర్‌పురి గోస్వామి, మున్సిపల్ కౌన్సిలర్ తీర్మానం.
32. ఉస్మానియా యూనివర్సిటీచే హెచ్చింపబడిన బోధనా రుసుము రద్దుపరచుటకు శ్రీ సయ్యద్ సిరాజుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్ తీర్మానం.
33. ఆహార ధాన్యముల యొక్క పెరుగుచున్న ధరలగురించి తగు చర్యల గైకొనుటకు ప్రభుత్వమును కోరుటకు శ్రీ సయ్యద్ సిరాజుద్దీన్ మున్సిపల్ కౌన్సిలర్ తీర్మానం.
34. బీదవారలకు ఖాళీ స్థలములలో చిన్న గృహముల నిర్మాణము కొరకు శ్రీ సయ్యద్ సిరాజుద్దీన్ మున్సిపల్ కౌన్సిలర్ తీర్మానం.
35. స్టాండింగ్ కమిటీ తీర్మానం: సికింద్రాబాద్ డివిజన్ ఉపయోగార్థము శాయపు భవన నిర్మాణమునకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సికింద్రాబాద్ డివిజన్) భవనమునకు- సవరింపబడిన ప్రతిపాదన.
36. జి-ఎక్స్‌పోర్టు పద్ధతి యొక్క ఆక్షేపణ నిబంధనలు (28) లో సవరణ గురించి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శి నోటు.
37. ఆరోగ్య కమిటీ తీర్మానము; హైదరాబాద్, సికింద్రాబాద్ నగరములో సంచార ఔషధశాలల నడుపుటకు శ్రీ అల్లాడి వెంటయ్య మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
38. స్టాండింగ్ కమిటీ తీర్మానం: సుల్తాన్‌బజార్‌లోని స్థలము అమ్మకమునకు కమలమ్మ దరఖాస్తు.

కార్యదర్శి,

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

శుక్రవారం, ఆగస్టు 4

406.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 పి.చెల్లప్ప, 7-40 గాంధీ కథ (విజయవాడ నుండి రిలే), 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥11-40మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే) 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము(విజయవాడ నుండి రిలే), 1-00 స్త్రీలకు (హిందీ), 1-30 డి.వి పలూస్కర్, 1-50తె-వా, 2-00 హైదరాబాదు వివలె, 2-10 ఉ.వా, 2-20 హైదరాబాదు వివలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 గాంధీకథ (హిందీ), 7-30 కర్ణాటక సంగీతకచేరి (మద్రాస్ నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 నాటిక (విజయవాడ నుండి రిలే), 9-45 సుగమ్ సంగీత్, 10-00 ఎస్. డబ్ల్యు. ధగే. 10-30 వాతావరణ సూచన,ప్రసారసమాప్తి.

హయిద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ॥ 11-40 హైదరాబాద్ ఎవలె, 12-10 వీణ: నిలయ విద్వాంసుడు, 12-30 హైదరాబాదు ఎవలె, 1-00 పి. చెల్లప్ప, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 షేక్ హుస్సేన్ సాహెబ్: వాద్య స్వరం, 2-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా 7-15 గ్రామస్థులకార్యక్రమము,7-30 హైదరాబాదు ఎ వలె, 9-15 లలిత్‌సంగీతం. 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

257.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని (హైదరాబాద్‌నుండి రిలే), 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-40గాంధీ కథ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 సంగీతకచేరి: వయొలిన్, 1-30 భజన్, 1-50 తె-వా,2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కర్ణాటక సంగీత కచేరి (మద్రాస్ నుండిరిలే), 9-00 ఆం-వా, 9-15 త్యాగరాజ కృతిసమామ్నాయం, 9-30 రఘునాథాభ్యుదయం చారిత్ర నాటిక, 9-45 సంగీత కచేరి: వయొలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవిద్యాలయ హైస్కూలు

తాండూరు, ఆగస్టు 2

విజయవిద్యాలయ హైస్కూలు విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగినవి. ఈ ఎన్నికలలో పద్మనాభరెడ్డి (11 వ తరగతి) అధ్యక్షులుగా, సె. వేదప్రకాశ్ (11 వ తరగతి) కార్యదర్శిగా ఎన్నికయినారు.

ఎన్నికల అనంతరము ప్రధానోపాధ్యాయులు అగు శ్రీ గోపిచంద్ విద్యాసభ యొక్క విధులు, నిర్వహణ విధులు చట్టములను గురించి ఉపన్యసించిరి.

సబార్డినేటు లెజిస్లేషన్ కమిటీ సభ్యుల నియామకం

హైదరాబాదు, ఆగస్టు 2

రాష్ట్రశాసన సభాపతి శ్రీ అయ్యదేవర శాస్త్రేశ్వరరావు చట్టాలకు అనుబంధముగా నియమాలను, నిబంధనలను రూపొందించే సంఘానికి శ్రీ ఎ. లక్ష్మీనరసింహదొరను అధ్యక్షులుగాను, యీక్రిందివారిని సభ్యులుగాను నియమించారు.

శ్రీయుతులు లుకలాపు లక్ష్మణదాసు, గోపాలరావు ఎర్రోజేలు, రామస్వామిరెడ్డి, పి. వి. రాజేశ్వరరావు, అయ్యపరెడ్డి, దావర్ హుసేన్, బేతి కేశవరెడ్డి, గౌతులచ్చన్న, దివి కొండయ్యచౌదరి, వెల్లంకి విశ్వేశ్వరరావు, జె. ఆనందరావు.

భారతీయ నౌకలు

విద్యా మంత్రిత్వ శాఖచే పిల్లల పుస్తకం ప్రచురణ

న్యూఢిల్లీ, ఆగస్టు 2

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఇటీవల పిల్లలకొరకై హిందీలో "భారత్ కె జహాజ్" అనే పేరుతో ఒక పుస్తకం ప్రచురించింది. ఈ చిన్న పుస్తకములోఆసక్తికరముగానూ, సమగ్రంగానూ భారతీయ నౌకలను గురించి వివరించడం జరిగింది.

భారతీయ భాషలలో బాల సాహిత్య సృష్టికై కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖవారు రూపొందించిన ప్రత్యేక పథకముక్రింద ఈ పుస్తకము ప్రచురింపబడింది. ప్రాథమిక తరగతుల లోని బాలబాలికలకు అనుబంధ సాహిత్యంగా ఈ పుస్తకం ఉపయోగపడగలదు.

భారతీయభాషలలో బాలసాహిత్య ప్రమాణాలను మెరుగుపరచడానికిగాను కొన్ని నమూనా పుస్తకాలను ప్రచురించడంకూడా విద్యామంత్రిత్వ శాఖవారి ఈ ప్రత్యేక పథకం లక్ష్యాలలో ఒకటి.

ఖడక్‌వాస్లాలోని కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘ పరిశోధనా కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 2

వాన్‌షెట్, ఖడక్‌వస్లా ఆనకట్టకు గండ్లుపడి ఆ రెండు ప్రాంతాలలోను కనివిని ఎరుగనట్టి వరదలువచ్చాయనీ, ఖడక్‌వస్లా ఆనకట్టకు దిగువను వున్న కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘం శాలూకు పరిశోధనాకేంద్రంపూర్తిగా కొట్టుకుపోయినదనీ పత్రికలలో ప్రకటించారనీ, అదిసరికాదనీ, ఆ కేంద్రం శాలూకు 400 ఎకరాల ప్రాంతములో 3 ఎకరాలుమాత్రము బాగా దెబ్బతిన్నదనీ, మంచి నీటి సరఫరా మాత్రం ఆగిపోయినదనీ, పరిశోధనా కేంద్రం త్వరలోనే పని తిరిగి ప్రారంభిస్తుందని కేంద్రఇరిగేషను,విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

సికిందరాబాదు రైల్వేస్టేషన్ నియోజక వర్గంలో మేయర్ పర్యటన

హైదరాబాదు, ఆగస్టు 2

హైదరాబాదు మేయర్, శ్రీ చేద ప్రకాశ్ దుసాజ్ కార్పొరేషన్ అధికారులతో కలసి నిన్న సికిందరాబాదు రైల్వేస్టేషన్ నియోజక వర్గ ప్రాంతములో పర్యటించారు. మేయర్ ప్రభృతులు నియోజక వర్గానికి చెందిన ఆయా ప్రదేశాలను సందర్శించగా అక్కడి పౌరులు రోడ్లు, వీధి దీపాలు పారిశుద్ధ్యపు వసతులు మొదలయినవి కల్పించవలసిందని అభ్యర్థించారు. మేయర్ శ్రీ దుసాజ్ రైల్వే క్వార్టర్స్ దాపులలోని హమాల్‌పూరి గుడిసెలవాడను కూడ చూచారు. అక్కడ మురికిగూడెముల నిర్మూలన పథకము క్రింద ఒంటిగది యిండ్లను నిర్మించవలసిందని ఆప్రాంత వాసులు మేయర్‌ను కోరారు. రైల్వే కాలనీ ప్రజలు తమ యిబ్బందులను అధికారులకు నివేదించారు.

చౌటుప్పలలో గ్రామనాయకుల శిక్షణ శిబిరం

నల్లగొండ, ఆగస్టు 2

చౌటుప్పల పంచాయతీ సమితి ఆధ్వర్యాన గతనెల 28 నుంచి 25 వరకు గ్రామనాయకుల శిక్షణ శిబిరం నిర్వహించబడినది. ఈ శిబిరంలో 70 మంది గ్రామీణ నాయకులకు వ్యవసాయ, సహకార రంగాలలో శిక్షణయివ్వటం జరిగింది. ఈ సందర్భములో చలనచిత్ర ప్రదర్శనము కూడ యేర్పాటు చేయబడినది.

తటస్థరాజ్యాల సమావేశానికి ఘానా

వియన్నా, ఆగస్టు 2

బెల్గ్రేడ్‌లో జరుగనున్న తటస్థ రాజ్యాల సమావేశంలో ఘానా పాల్గొంటుందని విన్న బుడాపెస్టు నుండి చేయబడిన ఘానా- హంగరీ సంయుక్త ప్రకటనలో ఉంది.

ఘానాఅధ్యక్షులు క్వామీన్క్రూమా మూడు రోజుల పాటు హంగరీని దర్శించినతర్వాత చేయబడిన యీ సంయుక్త ప్రకటనలో రెండు దేశాలు పెక్కు అంతర్జాతీయ సమస్యలపై యేకాభిప్రాయాని కొచ్చినవని పేర్కొనైనది. ఆఫ్రికా ఖండంలో వలసరాజ్యతత్వం నశించాలని గూడ వారంగీకరించారట.

తాండూరులో వనమహోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 2

తాండూరు పంచాయతీ సమితి కార్యాలయ ఆవరణలో గత నెల 28వ వనమహోత్సవ సందర్భములో సమితి అధ్యక్షులు శ్రీ మాణిక్యరావు తొలి మొక్కనాటారు. దాదాపు 80 వండ్లు, నీడ యిచ్చు చెట్లమొక్కలను నాటటము జరిగింది. తాలూకాలోని గ్రామాలలో ఆయాగ్రామాలకుచెందిన సర్‌పంచ్‌లు చెట్లను నాటారు.

జగిత్యాల ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘము

మెమోరాండం వారం నిర్వహణ

జగిత్యాల, ఆగస్టు 2

జగిత్యాల సెక్టరు ప్రభుత్వోపాధ్యాయులు "మెమోరాండము వారము" జరుపు సందర్భములో సర్వసభ్య సమావేశము కరీంనగరము పరిషద్ అధ్యక్షులగు శ్రీ ఇ. వి. రత్నయ్య అధ్యక్షతన ఏర్పాటు అయినది.

శ్రీ డి. రాజన్నగారు (స్టేట్ టీచర్స్ యూనియన్ కౌన్సిలర్) స్టేట్ కౌన్సిల్ 23-6-1961 నాడు హైదరాబాదులో తీర్మానించిన తీర్మానములను సవిస్తరముగా సభముందు పెట్టుచూ ఈ తీర్మానములను అంతాబలపరిచి ప్రభుత్వమునకు పంపవలసినదిగా నుడివిరి. దాదాపు రెండు సంవత్సరముల నుండి ప్రభుత్వమును అడుగుట. ప్రభుత్వము పక్షపాతము చూపుట జరుగుచున్నది. అయినను శాంతియుతముగానే వ్యవహారము పరిష్కరించుకొనుటకు ప్రయత్నించవలెనని చెప్పిరి. మెమోరాండములో ఈ దిగువ తీర్మానములను ప్రవేశపెట్టవలెనని నుడివిరి.

(1) 81-130, 130-190, 154-275 గ్రేడులలో పనిచేయు ఉపాధ్యాయులకు వరుసగా 75-150, 90-200, 150 - 300 గ్రేడులను 1-11-58 నుండివర్తింపజేయవలయును. 25 శాతం ఉపాధ్యాయులవరకే పరిమితమయి యుండరాదు.

(2) తెలంగాణాగ్రేడులలోప్రమోషను పొందినవారికి ఆంధ్రకరువు భత్యము వర్తింపజేయుటకు బదులుగా క్రొత్త కరువు భత్యము వర్తింపజేయవలయును.

(3) శిక్షణ పొందని ఉపాధ్యాయులకు 50-120గ్రేడులో 50-00 రూపాయలు యివ్వవలయును. 1-11-58 తదుపరి నియమింపబడిన మెట్రిక్ లేట్లకు ఎట్టి తగ్గింపు జరుగకూడదు.

(4) 50 - 120, 35 - 60 గ్రేడులను 1-4-1961 నుండి వర్తింపజేయుటకుబదులు 1-11-58 నుండి వర్తింపజేయవలయును.

(5) ఇంటిఅద్దె అన్ని స్థలముల వారికి వర్తింపజేయవలయును.

(6) రూ. 100-00 వేతనము దాటినవారికి సెక్రెటేరియట్ ఉద్యోగులకు యిచ్చునట్లు రు. 10-00 ఇంక్రిమెంట్లు ఈయవలయును.

శ్రీ దేశికాచార్యులుగారు (నిజామాబాద్ పరిషత్ అధ్యక్షులుగాడు) శ్రీ పి. కష్టయ్య (సెక్రటరీ కార్యదర్శి) మున్నగువారలు నిర్బంధప్రాథమిక విద్యాచట్టమునందలి లోపములను గూర్చి వివరీకరించుచు ఈ చట్టం విజయవంతమగుటకు ఉపాధ్యాయులు మిక్కిలి కృషిసలుపుట అవసరమనిరి.

శ్రీ రామచందర్ సింగ్ గారు (స్టేట్ టీచర్స్ యూనియన్ అధ్యక్షులు) ప్రభుత్వము ఉపాధ్యాయుల యెడల చూపుచున్న నిర్లక్ష్యమును, పేకమిటీవల్ల కలిగిన అన్యాయమును, నేటి విద్యావిధానములోగల లోపములను గూర్చి మాట్లాడుచు ప్రభుత్వం ఉపాధ్యాయుల కనిన కోర్కెలను 15 ఆగస్టు 1961 లోగా తీర్చెదనని హామీ యిచ్చినదని చెప్పిరి.

స్థానికనాయకులు మరియు వైద్యులగు శ్రీ కాసం శివరాజ్ గుప్త గారు మెమోరాండమును బలపరచుచుదీనిని వెంటనే ప్రభుత్వము అంగీకరించి ఉపాధ్యాయుల ఆర్థిక - మానసిక బాధలను దూరము చేయవలసిన అవసరము గలదనిరి. ఈ విషయమును ప్రజలు - నాయకులు - శాసనసభ్యులు చక్కగా గ్రహించి ప్రభుత్వమునకు తెలుపవలసిన ఆవశ్యకత యెంతేనిగలదనిరి.

స్టేట్ కౌన్సిల్ 25-6-1961 నాడు తీర్మానించిన తీర్మానములను సమావేశము ఆమోదించుచు ప్రభుత్వాధికారులకు అందజేయవలసినదిగాతీర్మానించినది.

కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం

చీఫ్ ఇంజినీరు మహారాష్ట్ర పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 2

కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం శాలూకు వరద నిరోధకశాఖ చీఫ్ ఇంజినీరు పాన్‌షటు ఆనకట్టను దర్శించినమీదటపనితనంలోపంవల్ల ఆ ఆనకట్ట పాడై పోయినదని చెప్పినట్లూ, ఈ విషయంలో కేంద్రజల విద్యుచ్ఛక్తి సంఘం సాంకేతిక విచారణలు జరిపినదనీ ఒక వార్తా పత్రికలో ప్రచురించబడినదనీ, అది సరికాదనీ, అక్కడ నష్టం ఎంత కలిగింది, రాష్ట్ర ఇంజనీర్లకు సహాయం ఎంత అవసరమౌతుంది తెలుసుకోడానికి చీఫ్ ఇంజినీరు అక్కడికి వెళ్ళారనీ, ఆ సంఘం సాంకేతిక విచారణ ఏమీ జరుపలేదనీ, ఆ ఆనకట్టకు గండి పడడానికి పనితనం లోపం అన్నారనడము పరికాదనీ కేంద్ర ఇరిగేషను విద్యుచ్ఛక్తిమంత్రిత్వశాఖ మొన్న ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది

నగర వార్తలు

ప్రభుత్వ సాంకేతిక కళాశాల "గేమ్స్" మరియు "స్పోర్ట్సు" కార్యక్రమాలు నిర్వహించుటకు ఈదిగువ పేర్కొనబడిన విద్యార్థులను, ప్రిన్సిపాల్ శ్రీజీ బాలరావు, మరియు "ఫిజికల్ డైరెక్టరు" శ్రీ కె. ఆర్. జాన్‌గార్లు ఏకగ్రీవముగా నియమించిరి:

క్రికెట్-తిరుమలరావు ఫుట్‌బాల్-కాశీనాథ్, హాకీ-వాసీఫ్ అలీ, బ్యాస్కెట్‌బాల్-సామ్యుల్ క్రిస్టఫర్, వాలీబాల్-హమీదుల్లాబేగ్, షటిల్ బ్యాడ్‌మింటన్-మోరిస్ కంపాస్, బాల్ బ్యాడ్‌మింటన్-కన్నన్, టేబిల్ టెన్నిస్-మోతీవాలా, టెన్నికైట్-అంజారెడ్డి సాప్టుబాల్-శశికుమార్, కబాడీ-సర్వర్, ట్రక్ అండ్ ఫీల్డు స్పోర్ట్సు-వి.గౌరీశంకర్.

శ్రీమహాంకాళి మాతేశ్వరి వార్షికోత్సవం

సోమవారం 7 ఆగస్టు 1961 వరకు ప్రతి సం॥ వలెనే లాల్‌దర్వాజాలో శ్రీమహాంకాళి ఉత్సవము జరుగును ప్రతి దినము హారతి, పూజ సప్తశతి పారాయణము. భజనలు హరికథలు ఉండగలవు.

ఈసంవత్సరము రథ ఊరేగింపు ఘటముతో లాల్‌దర్వాజానుండి బయలుదేరిక్రొత్తవాలాది (మూసీనది) వరకు పోగలదు.

3-8-61 గురువారం శివభక్త భజన మండలి మ్యాకలబండ, 4-8-61 శుక్రవారం సత్‌నామ్‌కబీర్ మండలి బేగంబజార్ వారు భజనజరుపుతారు. 4-8-61 శుక్రవారము॥ 2 గంటలకు చరఖాపోటీ, 5-8-61 శనివారం మ॥ 2గంటలకు శిశుప్రదర్శనము. రాత్రి 7 గంటలకు తొట్టెల ఊరేగింపు. రాత్రి 9 గంటలకు జీవరక్ష ప్రచారక కథ (శ్రీకృష్ణాస్వామి నాయుడుచే). 6-8-61 ఆదివారము ఉ॥ 4 గంటలకు చండీ హోమము, బలి. నగరకీర్తనములు. ఉ॥7 గం॥నుండి సా॥ 5 గం॥ వరకు బోనాలు, రాత్రి 9 గంటలకు హరికథాకాలక్షేపము (శ్రీకృష్టిసర్వింహాచార్యులు (భాగవతార్చే). 7-8-61 సోమవారం ఉదయము పూజ హారతి మ॥ 2 గంటలకు పోతరాజు స్వాగతం గౌ. శ్రీ డి. సంజీవయ్య (ఆం. ప్ర. ముఖ్యమంత్రి) గారి అధ్యక్షతన సా॥ 5 గంటలకు ఊరేగింపు సభ జరుగుతుంది. శ్రీకల్లూరి చంద్రమౌళి(దేవాదాయధర్మాదాయ శాఖామాత్యులు).శ్రీకొండాలక్ష్మణ్ బాపూజీ (అబ్కారీ లఘు పరిశ్రమల శాఖామాత్యులు) శ్రీసర్దార్ గౌసులచ్చన్న ఎం.ఎల్.ఏ. (ఆంధ్రప్రదేశ్ వెనుకబడినతరగతులసంఘాధ్యక్షులు) ప్రసంగిస్తారు.

రాష్ట్రపతి ఆరోగ్యంకొరకు తవాంగ్ ప్రాంతంలో సామూహిక ప్రార్థనలు

షిల్లాంగ్, ఆగస్టు 2

కమెంగ్ ఫ్రాంటియర్ డివిజన్‌లోని తవాంగ్‌కు చెందిన స్థానిక ప్రజలు, లామాలు గత నెల 25 నుంచి 31 వ తేదీ వరకు రాష్ట్రపతి రుగ్మత నుంచి కోలుకొని త్వరలో పునరారోగ్యం పొందాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు యిక్కడి ప్రభుత్వ కార్యాలయాలకు వార్త చేరింది.

చారాకొండ గ్రామములో ప్రార్థనలు

చారాకొండ, ఆగస్టు 2

చారాకొండ గ్రామము రవీంద్ర గ్రంథాలయములో రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌గారి ఆరోగ్యము త్వరలో కుదురుకోవాలని కోరుతూ గత నెల 28వ తేదీన సాయంత్రము 5 గంటలకు గ్రామపౌరులు భగవత్ ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భములో యువజన సంఘము ప్రత్యేకంగా సమావేశమై ప్రార్థనలు జరిపినది. ఈ సమావేశమునకు యి. సి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు గుండెజంగయ్య యీ ప్రార్థన సమావేశపుఉద్దేశ్యాన్ని వివరించారు. ఎస్. చంద్రశేఖర్, ముత్తిరెడ్డి, అంతిరెడ్డి, విశ్వేశ్వర్ మాట్లాడారు. తర్వాత వారోజు సీతారామచారిగారి చేత శివపూజలు చేయించారు.

రాష్ట్రపతి ఆరోగ్యానికై జగిత్యాలలో ప్రార్థనలు

జగిత్యాల, ఆగస్టు 2

యూత్ఆర్గనైజేషన్ పిలుపు నందుకొని స్థానిక శ్రీనివాసాంజనేయ భవాని శంకర్ దేవాలయములో పుర ప్రముఖులు, యువకులు, భక్త మండలివారు మొత్తము రెండువందల మంది వరకు గతనెల28 న రాత్రి గ[illegible] 8-30నుండి9-30 వరకు భారత రా[illegible] పతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ [illegible] రగా ఆరోగ్యవంతులు కా[illegible] ప్రార్థనలు జరిపారు, శ్రీ చ[illegible] శాస్త్రిగారు బ్రాహ్మణ[illegible] రాష్ట్రపతి పేర శ్రీ [illegible] స్వామికి అర్చన, సంక[illegible] చారు.

పాలకపోకలు

కేంద్ర పౌరవిమానాలశాఖ డిప్యూటీమంత్రి శ్రీ అహ్మద్ మొహియొద్దీన్ ఈనెల 9వ తేదీన ఢిల్లీనుంచి ఇక్కడకు వస్తారు. ఆయన నగరంలో 2 రోజులు మకాం చేస్తారు.

గుజరాత్ గవర్నర్ నవాబ్ మెహాది నవాజ్‌జంగ్ సతీసమేతంగా మొన్న రైలులో యిక్కడికి వచ్చారు. రైల్వే స్టేషన్‌లో ఆయనకు స్వాగత మివ్వవచ్చిన వారిలో ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు, ఎ.డి. సి. డా. బంకట్ చంద్ర, శ్రీమతి రోడామిస్త్రీ ఎం. ఎల్. ఏ. ప్రభృతులు కలరు.

పాలెము ఏరు వంతెన

నిజామాబాదు, ఆగస్టు 2

శ్రీ బాసనారాయణగారు ఈ విధముగా తెలుపుతున్నారు:-

నిజామాబాదు జిల్లా ఆర్మూరు తాలూకాలో దొనుకంటి మోర్తాటుల మధ్య నిజామాబాదు నుండి కరీంనగరము ఎస్. ఆర్. టి. సి. బస్సులు పోయే మార్గమున పాలెము ఏరు గలదు. ఈ ఏరుపైని వంతెన చాల ఎత్తు తగ్గుగ నున్నది.

వర్షాకాలపు దినములలో తరుచుగా 3-4 అడుగుల నీరు వంతెనపై ప్రవహించుటచే బస్సులుగాని, ప్రయాణికులుగాని దాటుటకు వీల

గ్రామవార్తలు

మెదక్ జిల్లాలో భూముల పంపకం

మెదక్, ఆగస్టు 2

శ్రీయుత టి. ఎన్. కపూర్ జిల్లా కలక్టర్ భూములులేని వారికి "కల్వకుంట" గ్రామములో లావొసిస్కిము ద్వారా 25 జులైన భూములు పంచినారు. శ్రీ యుత ఆర్. నరసింహారెడ్డి జిల్లాపరిషత్ అధ్యక్షులు సమావేశానికి అధ్యక్షత వహించిరి. శ్రీయుతులు సైమతుల్లా మూన్సీ డిప్యూటీ కలక్టరు మరియు శ్రీకొండయ్య మెదక్ తహసిల్ దార్ సమావేశానికి హాజరైరి.

శ్రీయుత టి. ఎన్. కపూర్ జిల్లా కలక్టర్ ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేసిరి. లావొసిస్కిముద్వారా భూములు పంపకంలో మెదక్ ప్రథమస్థానం వహించినదని చెప్పిరి. 930 ఎకరముల తరి మరియు 5250 ఎకరముల ఖుష్కి భూమిపంచబడెను. శ్రీయుత చత్రపూ డిప్యూటీ తహసిల్ దార్ భూముల పంపకంలో శ్రద్ధవహించిరి.

"స్మాల్ సేవింగ్స్" యొక్క ఉత్సవము నిజాంపేట గ్రామములో శ్రీయుత టి. ఎన్. కపూర్ జిల్లా కలక్టర్ అధ్యక్షతన జరిగెను. శ్రీమతి హైమావతి ఎస్. ఇ. ఓ. మరియు శ్రీజి. ఎం. ఖాన్ గిర్దావర్ రామాయంపేట కృషివలన 6500రూ. "సైజ్ బాండ్లు" అమ్మబడెను. జాతీయ పొదుపు పథకంలో సైజ్ బాండ్ వలన ప్రజలకు కలుగు లాభములను కలక్టర్ చెప్పిరి.

జామ్ సింగ్ లింగాయతీపూర్ గ్రామములో కలక్టర్ ద్వార సుమారు 200 ఎకరముల భూమికి పట్టా పత్రములు యివ్వబడెను.

అతనివంక చూడు

అతనిముక్కు దురద పెట్టును లేదా గొంతు జలుబుచేయును.

అతడు ప్రక్కమీద కూర్చుండును లేదా కిటికీవైపు పరుగెత్తును.

అతడు శ్వాస నిరోధము ను అనుభవిస్తూ ఊపిరికై ఎగరోజును.

అతని శ్వాస పొట్టిది, శీఘ్రమైనది.

అతని ఉచ్ఛ్వాసకఠినము, దీర్ఘము, దగ్గునప్పుడు చెమర్చును. అతని పెదవులు పాలిపోయినవి.

అతని ముఖము ఒక చరిత్ర చెప్పును,

అ ది ఉ బ్బ స ము

మూర్తీభవించిన జాలి మరియు ఆదుర్దా, కన్నీరు చాల అగాధమైనట్లు దీనిని ఆశ, సంతోషము కలుగునదిగా చేయును.

న వ ర త్న క ల్ప

సేవించుడు.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

దేవరకొండ వార్తలు

దేవరకొండ, ఆగస్టు 2

భీమన్‌పల్లి, ఘన్‌పల్లి గ్రామములలో శ్రీ జి.ఎస్. రెడ్డి జిల్లా పరిషత్తు ధ్యక్షులు నూతన పాఠశాల భవనముల శంకుస్థాపన చేశారు. శ్రీ హన్మంత రెడ్డి గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు శ్రీ జి ఎస్. రెడ్డికి ఘన స్వాగతమిచ్చారు బహిరంగసభలో వేలాది ప్రజలు పాల్గొనిరి. శ్రీ యుతులు మందడి రంగారెడ్డి పంచాయతీ సమితి అధ్యక్షులు దేవరకొండ, జి ఎస్. రెడ్డి ప్రసంగించారు.

నిర్బంధ ప్రాథమిక విద్యా పథకం క్రింద దేవరకొండ సమితిలో (43) నూతనముగా పాఠశాలలు తెరువబడతాయని తెలుస్తూంది.

గోన బోయినపల్లి గ్రామములో ఒక స్త్రీ మేకలుమేపుచుండగా ఒక పులి దాడి జరుపడమువలన గాయమై చనిపోయినదని తెలిసినది.

చింతపల్లి సమితి ఉపాధ్యాయులకు వేతనములు సమయమునకు ఇవ్వడములేదని, ఈ విషయములో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ నల్లగొండ పరిషత్ సంయుక్త కార్యదర్శియగు శ్రీ మొహ్మద్ సులేమాన్ చింతపల్లి సమితి బి.డి.ఓ. గారికి ఒక మెమోరాండం సమర్పించారని తెలుస్తూంది.

దేవరకొండ బస్సుడిపోపద్ద ప్రయాణీకులకై ఒక షెడ్డు మాత్రమైన లేనందున ప్రయాణీకుల బాధలు వర్ణనాతీతం. ఆర్. టి. సి. వారు ఇక్కడ ఒక స్టాండు నిర్మించుట అత్యవసరం.

దేవరకొండలో 6న్నర గం॥ నుండి 11న్నర గం॥ రాత్రి వరకు విద్యుచ్ఛక్తి యేర్పాటు ఉన్నది. రాత్రింబవళ్ళు విద్యుచ్ఛక్తి యేర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని దేవరకొండ పట్టణ ప్రజలు కోరుచున్నారు.

స్థానిక తెలుగుపండితులగు సయ్యద్ అజ్మతుల్లాగారు "హితవు" అనుపద్య కావ్యమును రచించారట. దేవరకొండ పట్టణ ప్రజలతో గ్రంథ ముద్రణకై దయార్ద్ర హృదయులై తగు సహాయము చేయగలరని కోరుచున్నారు. ఇదివరకు ప్రజల సహకారముతోనే కవిగారు (11) గ్రంథములను ముద్రించారు.

దేవరకొండ నుండి 4 మైళ్ళ దూరములో మల్లేపల్లి గ్రామము కలదు. ఇది ఆర్. టి. సి. బస్సులకు కూడలి. కాని ప్రయాణీకులకు ముఖ్యముగా స్త్రీలకు మూత్రశాలలు లేనందున చాలా బాధపడు చుందురు. కావున ఆర్. టి. సి. వారు ఇక్కడ మూత్రశాల, మరుగు దొడ్డి నిర్మించటము అవసరము.

దేవరకొండ సమితి ఉపాధ్యాయులను సభ్యత్వరుసుం, మేధావి చందాదారులు ఎక్కువ సంఖ్యలో కావాలని శ్రీ సద్గురు ప్రసాదు రాష్ట్రోపాధ్యాయ సంఘ కార్యదర్శి కోరుచున్నారు.

రాష్ట్రపతి ఆరోగ్యానికై సమష్టి ప్రార్థన

వరంగల్, ఆగస్టు 2

ఈమధ్య శ్రీ వేంకటేశ్వరస్వామి వారిసన్నిధిలో గీతాప్రచారకపరిషత్ పండితశాఖాధ్యక్షులు శ్రీమాన్ న.చ రఘువాధాచార్యస్వామివారి అధ్యక్షతలో పరిషత్సభ్యులు మరియు పండితులు సమావేశమై సమష్టి శ్రీ విష్ణు సహస్ర నామస్తోత్ర పారాయణము ఆదిత్య హృదయ పారాయణమున్ను చేసి త్వరలోనే శ్రీ రాజేంద్రప్రసాద్ పూర్తి ఆరోగ్యాన్ని పొందవలెనని మౌనధ్యానపూర్వక ప్రార్థనజరిపారు.

నిర్మల్ బస్సుడిపో స్థితి

ప్రయాణీకుల ఇబ్బందులు

భీమారం, ఆగస్టు 2

ఆదిలాబాద్ జిల్లాలో మంచిర్యాల రైల్వే స్టేషన్ కలప, బొగ్గు. ధాన్య వ్యాపారమునకు ముఖ్య కేంద్ర స్థానము. ఇచటి నుండి వెళ్ళు ఆర్. టి.సి. బస్సులుఒక నాడుగూడా నిర్ణీత సమయమునకు వచ్చిపోయిన పాపమున పోలేదు. ఈ స్టేషన్ నుండి ప్రతి దినము వందలకొలది ప్రయాణీకులు రైలుబండ్లుదిగి బస్సుస్టాండ్‌వద్ద గుంపులు,గుంపులుగాచేరి ఎప్పటి ఎండలో కాని, అధికవర్షములోకాని తలదాచుకొనుటకు నీడలేక తహ తహ లాడుచుందురు. ఇచ్చటి నుండి బస్సులు చెన్నూర్, లక్సెట్టిపేట, ఆదిలాబాద్, బెల్లంపల్లి,ఆసిఫాబాద్ వరకువెళ్ళును. ఇచ్చటికి బస్సులు నిర్మల్‌వ ఆసిఫాబాద్ డిపోలనుండి వచ్చి తిరిగిపోవును. నిర్మల్ డిపోనుండి వెళ్ళు బస్సులన్నియు హీనస్థితిలో కలవు, ప్రతి దినము బస్సులు త్రోవలో చెడిపోవుట పరిపాటి. ఉదాహరణకు 28-7-1961 రోజు మంచిర్యాలనుండి చెన్నూరుకు పోవు బస్సులు ఉదయము నుండి రాకనిరీక్షించుచుండ ఒక బస్సు నిర్మల్ నుండి సాయంత్రము 4 గంటలకువచ్చి మంచిర్యాలలోచెడి ఆగిపోయినది. ఆ నాటి నాల్గు రైళ్ళలో వచ్చినప్రయాణీకుల దుస్థితి చెప్పనలవికాదు. రెండవ నాడు యేమన 29-7-1961 న పగలు 2గంటలకు మంచిర్యాలనుండి నిర్మల్‌కు పోవుబస్సు (ఎ. పి. ఎస్1363) లక్సెట్టిపేట వరకుపోయి చెడిపోయి నందున అట్టిబస్సు లక్సెట్టిపేటలోనే ఆపివేసినారు. అందులోని ప్రయాణీకుల గతి ఏమైనదో ఊహించుకొనవచ్చును.

నిర్మల్ డిపో మంచిర్యాల స్టేషనుకు సుమారు వందమైళ్ళ దూరమున కలదు. కావున బస్సులు ఒక వేళమార్గ మధ్యమున చెడిన రెండవ బస్సు డిపోనుండి విడుచుటకు చాల యిబ్బందిగా నుండును. కావున మంచిర్యాలలో ఆర్.టి.సి. వారు తగు విచక్షణ చేసే ఒక డిపోను తెరచిన ప్రయాణీకులకుసాధకబాధకములుదూరము కాగలవు ప్రస్తుతబస్సుస్టాండ్‌లోప్రయాణీకులకు ఒక వసతి గృహము కూడ ఏర్పరచవలెనని మనవి.

ముఖ్యముగా మంచిర్యాల బస్సుస్టాండ్‌లో ఒక ఆర్.టి.సి. కంట్రోలర్ యుండును. ఆతడు బస్సు స్టాండ్‌లో బస్సుల రాకపోకల కాలపట్టిక పెట్టలేని అసమర్థుడు. ప్రయాణీకులు బస్సుల రాకపోకలగురించి అడుగగా సరియగు సమాధానము కూడ చెప్పడు. ఈ స్థితిని గమనించి తగు సదుపాయములు ఆర్.టి.సి,వారు కల్గించవలెను.

(ఒ.వి)

మిర్యాలగూడెం తాలూకా వెనుకబడిన జాతుల సంఘం

మిర్యాలగూడెం, ఆగస్టు 2

మిర్యాలగూడెం తాలూకావెనుకబడిన జాతుల సంఘం ప్రెసిడెంటు ఎన్నికలు తాలూకా యువజన కాంగ్రెసు ఆఫీసులో శ్రీ టి. నాగభూషణము (యువజన కాంగ్రెస్ కార్యదర్శి)అధ్యక్షతన జరిగినవి. ఎన్నిక అయిన కార్యవర్గ సభ్యులు 21,కోఆప్టు సభ్యులు 5,మొత్తం 26 సభ్యులుసమావేశమై అధ్యక్షునితోపాటు ఈ దిగువ వారిని ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

వి. రాములు అధ్యక్షులు, దైద వెంకయ్యఉపాధ్యక్షులు,గడగోజుభిక్షపతి,కార్యదర్శి, డాక్టర్ కె.సోమయ్య, సహాయకార్యదర్శి, అ ది మూ లం లింగయ్య కోశాధిపతి.

శ్రీ విశ్వకర్మ విద్యాలయ కమిటీ ఎన్నికలు

(మా. వి.)

నిజామాబాదు, ఆగస్టు 2

నిజామాబాద్ విశ్వకర్మలు స్థానిక మాణిక్ ప్రభువు మందిరములో సమావేశమై సంఘాభివృద్ధి విషయముపై చర్చజరిపిరి. ఈ సంఘ ఆధ్వర్యములో శ్రీ విశ్వకర్మ విద్యాలయ కమిటీకి యీ దిగువ కార్యనిర్వాహకవర్గము ఎన్నుకోబడినది. అధ్యక్షులు శ్రీ కె. రామస్వామి ఉపాధ్యక్షులు శ్రీ వి. లక్ష్మిరాజ్, ప్రధాన కార్యదర్శి శ్రీ కె.లక్ష్మణాచారి, సహాయకార్యదర్శి శ్రీ వెములూరి నారాయణాచారి, కోశాధికారి శ్రీ వి వెంకటేశాచారి, కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు బి. నారాయణ, దోమకొండ వెంకటేశం, వి. పెద్ద కృష్ణాచారి, లంచమాన్ హనుమాండ్లాచారి. అనంతచారి, ముచ్చాల రామకృష్ణాచారి. కమిటీకి ఒక సలహాసంఘం ఎన్నుకోవైనది.

ఆర్మూరులో ఆగస్టు 7న మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కార్యక్రమము

[illegible]ర్మూరు పంచాయతీసమితి కొత్త [illegible]యభవనమును7వ తేదీసాయం[illegible]కుమంత్రిగారుప్రారంభోత్స[illegible]న పిదప 6-30కు [illegible] హైస్కూల్ విద్యార్థి[illegible] విద్యుచ్ఛక్తినిప్రారం[illegible]పథలకు జిల్లా పరి[illegible]. హనుమంతరెడ్డి

చిన్న మొత్తముల పొదుపు ఉద్యమ ప్రచారం

చింతపల్లిలో

నల్లగొండ, ఆగస్టు 2

చింతపల్లిలో గత నెల 28న నల్లగొండజిల్లా కలెక్టరు అల్లయార్ ఖాన్ చిన్న మొత్తముల పొదుపు ఉద్యమాన్ని ప్రారంభిస్తూ ఉద్యమ ప్రాముఖ్యమును గురించి దానివల్ల కలిగే ప్రయోజనాలనుగురించి పేర్కొంటూ ఉపన్యసించారు. ఈ సమయములోనే సమితి అధ్యక్షులు శ్రీడబ్ల్యు. పట్టాభిరామారావు రూ.120లు విలువ కల్గిన బహుమతిబాండ్లనుఅమ్మారు.తోడాడ, నార్కెట్‌పల్లి, గుండ్రాంపల్లి గ్రామాలలో ఒక రూపాయి బహుమతిబాండ్ల విక్రయ కార్యక్రమము, చిన్న మొత్తముల పొదుపు ఉద్యమము ప్రారంభించబడ్డాయి. ఇవి ప్రారంభమైన సమయంలోనే ఈపద్దులక్రింద, 50 రూపాయలు వసూలు అయినవి.

గుర్రాల గొందెలో కొత్త తరగతుల ప్రారంభం

గుర్రాలగొందె,ఆగస్టు 2

గుర్రాలగొందె గ్రామములో శ్రీయుత ఆర్. నరసింహారెడ్డి జిల్లా పరిషత్ అధ్యక్షులుగారిచే స్థానిక పాఠశాలలో ఆరవ తరగతి తెరవబడెను. శ్రీయుతులు రాజయ్య సర్పంచ్, నర్సింహారెడ్డి అధ్యక్షులు (ఎజుకేషన్ కమిటీ), పురుషోత్తమ్‌రావు, బి.డి.ఓ (సిద్దిపేట), యం. మల్లారెడ్డి, చక్రపాణి ప్రధానోపాధ్యాయులు "నేటి కాలములో విద్యయొక్క ప్రాముఖ్యత"ను గురించిఉపన్యసించిరి.

ధర్మాజిపేటలో జిల్లా పరిషత్ అధ్యక్షులు తదితరులచే ఉరేగింపు చేయబడెను. తర్వాత స్థానిక పాఠశాలలో ఆరవతరగతికి పరిషత్ అధ్యక్షులచే ప్రారంభోత్సవము చేయబడెను. శ్రీయుత సోమేశ్వర్ రావు (సమితి బ్లాక్ అధ్యక్షులు) అధ్యక్షతన బహిరంగసభ యేర్పరచ బడెను. శ్రీ ప్రతాప్ రెడ్డి (సర్‌పంచ్) శ్రీగురువారెడ్డి ఎం.ఎల్ సి (కమ్యూ). శ్రీ శంకర్ రావు (బి.డి.ఓ. దుబ్బాక), శ్రీ బాలకృష్ణ (విద్యా కమిటీ అధ్యక్షులు) ఉపన్యసించిరి. శ్రీ ఆర్. నరసింహారెడ్డి ఒకటిన్నర సంవత్సరాలలో "విద్యా రంగంలో" "జిల్లా పరిషత్" చేసిన పనులను తెలిపిరి. 56 సెకండరీ స్కూల్‌లు తెరవబడనున్నవనిచెబుతూ "నిర్బంధ విద్య" కై ప్రజల సహకారం యివ్వవలెననిరి. శ్రీ ప్రతాప్ రెడ్డిగారి ధన్యవాదాలతో సమావేశం ముగించ బడెను.

జాగృతి కథానికల పోటీ

విజయవాడ, ఆగస్టు 2

ఈ ఏడు కథానికలపోటీ దీపావళికి జరపాలని జాగృతి నిర్వాహకులు నిర్ణయించారు. సాంఘిక కథానికలకు రు. 50 రు. 30 రు. 20 లు మూడు బహుమతులు. చరిత్ర లేదాపురాణేతిహాసాదిప్రాచీన సాహిత్యం నుండిస్వీకరించబడ్డ ఉత్తమ కథకు మరొక బహుమతి రు. 25లు. కథలు చేరడానికి ఆఖరు తేదీ 15-9-61. కథలను ఇప్పటి నుంచే పంపవచ్చు.

గెలుపొందిన కథలు జాగృతి దీపావళి ప్రత్యేకసంచికలో ప్రకటించబడతాయి. వివరాలకు సంపాదకులు, జాగృతి, పోస్టుబాక్సునెం 394,విజయవాడ-2 కువ్రాయవలెను.

జవుళి కార్మిక నాయకుడు చిన్నదొరై

మద్రాస్, ఆగస్టు 2

కోయంబత్తూరు జిల్లా జవుళి కార్మికుల యూనియన్ జనరల్ సెక్రటరీ శ్రీ పి. ఎస్. చిన్నదొరై, ఎమ్. ఎల్ ఏ; బొంబాయి మీదుగా అమెరికాకు బయలుదేరి వెళ్ళారు. ఆయన అక్కడ రెండు నెలలపాటు పర్యటిస్తారు.

అవిస్తృతపర్యటనలోఆయనకలుసు రాజకీయ, కార్మిక నాయకులను కొంటారు. జవుళి, మోటారు, విమానాల ఫ్యాక్టరీలు లఘు పరిశ్రమ సందర్శిస్తారు. టెనెసీ, వ్యాలీ అథారిటీ, ఇల్లినాయ్ యూనివర్సిటీలను కూడా చూస్తారు. అమెరికన్ వ్యవసాయ క్షేత్ర జీవితం పరిశీలిస్తూ ఒకవారము గడుపుతారు.

బిలాస్‌పూర్ జిల్లాలో భారీవర్షాలు

భోపాల్, ఆగస్టు 2

గత నెల 21 వ తేదీ నుంచి 25 వరకు ఇక్కడ కురిసిన భారీవర్షాల కారణంగా వాటిల్లిన నష్టం సుమారు 80 వేలు రూపాయలనిఅంచనా వేయబడింది. ఈ రాష్ట్రానికి చెందిన బిలాస్‌పూర్ జిల్లాలోని క్యోటీ, కబీర్, చబుత్ర గ్రామాల మధ్యనిర్మిస్తున్న రోడ్డు పూర్తిగా దెబ్బతినిపోయినందున యీ నష్టం వాటిల్లినట్లు యిక్కడికి వార్తచేరింది. ఇంతవరకు కచ్చా రోడ్డుగావున్న దీనిని పక్కారస్తాగా రూపొందించుటకుకృషిజరుగుతుండగా యీ అవరోధమేర్పడిందని వార్తలో తెలుపబడినది. వర్షాలవల్ల రోడ్డులో చెడిపోయిన ప్రదేశాలలోమరమ్మతులు జరగటం ప్రారంభమైనదని దానిలో పేర్కొనబడినది.

(మొదటిపేజీ తరువాయి)

దన అందజేయుటకు రాష్ట్రప్రభుత్వం కోరబడిందని, అదనపు కదుళ్ళు ప్రయివేటు రంగంలోనున్న మిల్లులకు లేక నూతనముగా ప్రారంభించబడు మిల్లులకు అభిస్తాయని గుంతకల్లు, నేతా మిల్స్‌లో కదుళ్ళను పెంచు విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని ముఖ్య మంత్రి చెప్పారు.

వసిష్ఠపై వంతెన

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం సమీపాన వసిష్ఠపై వంతెన నిర్మించుటకు ఒక ప్రతిపాదన యుందని, యీ వంతెనకు 15నుండి 20 లక్షల వరకు ఖర్చు కావచ్చునని పబ్లిక్ వర్క్స్ మంత్రి ఒక సభ్యునకు చెప్పారు.

బ్రాహ్మణపల్లి, మాసంపల్లి చెర్వుల మరామతు

నిజామాబాద్ జిల్లా బోధన్ తాలూకా బ్రాహ్మణపల్లిలోని తెగిపోయిన చెరువుకు 1958 లో మరామతు నిమిత్తం రు. 41,485 మంజూరు చేయబడినవని. కాని కంట్రాక్టర్ పని చేయలేదని, ప్రస్తుతం మళ్ళీ అంచనా సిద్ధం చేయబడి పరిశీలనలో నుందని మంత్రి ఒక సభ్యునకు జవాబిచ్చారు,

నల్గొండ జిల్లా రామన్నపేట తాలూకా మాసంపల్లిలోని తెగిపోయిన చెరువు మరామతు నిమిత్తం రు. 99,720 ప్రాథమిక అంచనా తయారు చేయబడిందని, మెదక్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు దీనిని పరిశీలిస్తున్నారని, చెరువులో మునుగు భూముల కిచ్చు పరిహార విషయం యింకా తేల్చబడలేదని మంత్రి అన్నారు.

భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలో కూనవరంనుండి గౌరిదేవిపేట నుండి చెర్లకు నూతనబస్‌రూట్లనుప్రవేశపెట్టు ఉద్దేశం ప్రయాణీకులు తగు సంఖ్యలో లేనందున విరమించబడినదని రవాణా మంత్రి ఒక సభ్యునకు ప్రత్యుత్తరించారు. 1960-61లో యీ ప్రాంతానికి 8 క్రొత్త బస్‌రూట్లుకూడ అనుమతింపబడి మూడు పర్మిట్లు ఒకే వ్యక్తికి ఇవ్వబడినాయనికూడఆయనచెప్పారు.

సమాచారశాఖ పునర్నిర్మాణం

నార్ల కమిటి సిఫార్సుల నాధారముగా చేసికొని సమాచార, పౌర సంబంధశాఖను పునర్నిర్మాణం చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇట్టి నిర్ణయం 1960లోనే జరిగిందని కమిటి నివేదికాంశాల నమలుపరచుటకు వివరముగా ప్రతిపాదనలు తయారు చేయుటకు ఒక డైరెక్టర్‌కూడ నియమింప బడ్డాడని ప్రజాశిక సమాచార మంత్రి ఒక సభ్యునకు జవాబిచ్చారు.

రాష్ట్రమంతటికీ ఒకే సహకార చట్టాన్ని తయారుచేయుట యింకా ముసాయిదా స్థాయిలోనే యుందని, ముసాయిదా సిద్ధం అగుటతోనే శాసనసభలో ప్రవేశపెట్ట బడుతుందని సహకారమంత్రి చెప్పారు.

రేపు 3-30 నుండి విడుదల

ఆదర్శ్‌లోక్ సమర్పించు:

రాముదాద

తా: షేక్‌ముక్తార్, జైమాల, ప్రిన్స్‌సలీం, హనీఇరాని, చాంద్ వుస్మాని, సప్రు, నిలోఫర్.

నిర్మాణం, దర్శకత్వం: ఆదర్శ్. సంగీతం: చిత్రగుప్త.

అశోక్ మనోహర్
హైద్రాబాదు. సికింద్రాబాదు.

—ప్రకాష్‌పిక్చర్స్ విడుదల.

తెలంగాణాకౌల్దారీ చట్టానికి శాసనసభ ఆమోదం

హైద్రాబాద్, ఆగస్టు 2

ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణా ప్రాంతము) కౌల్దారీ మరియు వ్యవసాయ భూముల (వ్యాలిడేషన్) చట్టమునకు తెలంగాణా ప్రాంతీయసంఘము సూచించిన రీతిలో నేడు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఆమోదించింది.

ఈమధ్యే గవర్నర్ జారీచేసిన ఆర్డినెన్సు స్థానే యీ బిల్లు అమలులోకి వస్తుంది. చట్టములో సహకార సేద్యానికి సంబంధించిన అంశాన్ని తొలగించాలని శ్రీ పి. రాజగోపాల్ నాయుడు ప్రతిపాదించిన సవరణ అంతకుముందు వీగిపోయింది.

ఆంధ్రప్రదేశ్ మురికి పేటల అభివృద్ధి (స్థలసేకరణ) విస్తరణ. సవరణ బిల్లు, హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ హైద్రాబాదు జిల్లా మున్సిపాల్టీల సవరణ బిల్లు కూడా నేడు ఆమోదింప బడ్డాయి.

శాసన సభకు రాష్ట్రపతి ధన్యవాదాలు

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ యీమధ్య అస్వస్థతకు గురియైనపుడు ఆంధ్రప్రదేశ్ శాసన సభ ప్రార్థనలు జరిపినందుకు ఆయన సంతోషం వెలిబుచ్చారు. శాసన సభకు రాష్ట్రపతి ధన్యవాదా లర్పించారని శాక్యాలిక రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు సభాధ్యక్షులు శ్రీ కాళేశ్వరరావుకు ఒక సందేశం పంపగా దానిని ఆయన సభలో చదివి వినిపించారు.

శాసనసభ తన ప్రసంగంపై చేసిన అభినందన తీర్మానానికి రాష్ట్ర గవర్నర్ శ్రీసచార్ పంపిన సందేశాన్ని కూడ శ్రీకాళేశ్వరరావు సభ్యులకు తెలియజేశారు.

వ్యవసాయ కూలీల కనీస వేతనాల నివేదిక

వ్యవసాయ కూలీల కనీసవేతనాల కయి నియమింపబడిన వేతననిర్ణాయక సంఘం 1959 నవంబర్‌లో నివేదికను సమర్పించిందని, అట్టినివేదికను ప్రభుత్వ మామోదించిందని త్వరలోనే ప్రకటన జరుగుతుందని వ్యవసాయ మంత్రి ఒక సభ్యునకు జవాబిచ్చారు.

రాష్ట్రంలో దేనేత పరిశ్రమ నభివృద్ధి పరచేందుకయి 1960- 61లో 59 పథకాలు ఉద్దేశించబడినవని, అందుకు రు. 56.78 లక్షలు ఖర్చవుతుందని లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కాశిరెడ్డికి సమాధానమిచ్చారు.

రేపు 3-00 నుండి విడుదల

వినోద్ ఫిలిమ్సు:

నాగ్ హో హి ని

(తెలుగు)

దర్శకత్వం: వినోద్ దేశాయ్. సంగీతం: రంగారావు.

ప్రభాత్ టాకీస్
హైద్రాబాద్.

—జనరల్ ఫిలిమ్ ఏజన్సీస్ విడుదల.

రు. 50 వేల విలువగల రాగి తీగె చోరి

రాయపూర్, ఆగస్టు 2

రు. 50 వేలు విలువ చేయు రాగి తీగె చుట్టలను సీలు వేసిన వాగన్ నుంచి అపహరించిన 5 గురిని దర్గు జిల్లా పోలీసు అధికారులు మొన్న అరెస్టుచేసి, సొత్తును దొంగలనుండి స్వాధీనం చేసుకొన్నట్లు తెలుస్తున్నది. ఈ రాగితీగె భిలాయ్ ఉక్కు కర్మాగారానికి అందచేయవలసి వున్నదట.

నిర్బంధప్రాథమిక విద్యాపథకం

హైద్రాబాదు, ఆగస్టు 2

ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యా చట్టంక్రింద నిర్బంధ ప్రాథమిక విద్యా పథకం హుజూర్‌నగర్ రామన్నపేట, దేవరకొండ, మిర్యాలగూడా సమితి బ్లాక్‌లకుచెందిన గ్రామాల అమలుపర్చ బడుతుందనిరాష్ట్ర ప్రభుత్వము ఒక ప్రకటన చేసింది.

వేతనాల దినం మీ పొదుపు దినం

జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికెట్లు కొనండి!

ఏ పోస్టాఫీసులోనైన వివరములు లభిస్తాయి.

DA-61/225

స్వాధీనముతో తుదివేలం అమ్మకం

హిమాయత్‌నగర్ లిబర్టీ రోడ్‌మీద, షహీద్‌యార్‌జంగ్ బిల్డింగు గేటుకు ఎదురుగా 575 చ. గజముల స్థలములో కాంపౌండ్ గోడతో 3-6-382-1/2 నంబర్లు గల రెండు బంగ్లాలు 1961 ఆగస్టు 6 వ తేదీ ఉ॥ 10-00 గం॥ లకు వేలము వేయబడును. మరియు ఆదేరోజు సా॥ 4-00 గం॥ లకు చార్‌మినార్ ఫ్యాక్టరీ వెనుక రామ్‌నగర్‌లో పార్సీ గుట్ట రోడ్డుపైన రు. 180/- అద్దెవచ్చు, 1-7-949 నుండి 951 వరకు మరియు 954 నుండి 956 వరకు నంబర్లుగల 4 రెండంతస్తుల పావులు ఒక ఇంటితో, కడపటిసారిగా వేలము వేయబడును.

ఆంధ్ర ప్రదేశ్ ఆక్షనీర్
ఇసామియాబజార్.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కమీషనర్ కార్యాలయం,
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

ప్ర క ట న

నం. 442/61-5/ఇ2 28 జులై 1961

1955 హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 88 వ సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఎం. లోకనాథం బి. ఏ. ఆగు నేను యిందుమూలముగా హైద్రాబాద్ నగరం లోని 11-గుల్‌బాగ్ నియోజక వర్గపు ఉపఎన్నికకై వివిధదశలకై దిగువ తేదీలను నిర్ధారిస్తూన్నాను.

(ఎ) నామినేషన్లు స్వీకరించడానికి ఆఖరుతేదీ 10 ఆగస్టు 1961
(బి) నామినేషన్ల స్క్రూటినీ తేదీ 11 ఆగస్టు 1961
(సి) (1) నామినేషన్‌పత్రం ఆమోదించడం లేదా నిరాకరించడాన్ని గురించి 42 సెక్షన్ ప్రకారం అపీలుచేసుకోబడని స్థానంలో అభ్యర్థిత్వపు ఉపసంహరణకు తుదితేదీ 16 ఆగస్టు 1961
(2) అపీలు చేసుకోబడిన స్థానంలో ఉపసంహరణకు ఆఖరుతేదీ 2 సెప్టెంబరు 1961
(డి) అవసరమైతే పోలింగు జరుపబడు తేదీ 17 సెప్టెంబర్ 1961 (ఆదివారం)

ఎం. లోకనాథం, బి. ఏ.
కమీషనర్. హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

తగ్గింపు రేట్లతో

ఆగస్టు 4, 5, 6 శుక్ర, శని, ఆదివారములు
ఉ॥ 11-0 గం॥ తెలుగు ప్రత్యేక ఆటలు :

బాలరాజు (తెలుగు)
(కొత్త ప్రింటు)
తా॥ నాగేశ్వరరావు, అంజలీదేవి, ఎస్. వరలక్ష్మి.
ప్రభాత్- హైద్రాబాద్
[Bahar]

4-8-61 నుండి మ్యాటినీతో ప్రారంభం
ఉత్తమ సంగీత భక్తిరస ప్రధానమైన చిత్రం
బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్ వారి:
చెంచులక్ష్మి
డైరెక్టర్: బి. ఎ. సుబ్బారావు.
తా॥ నాగేశ్వరరావు, అంజలి. రంగారావు, రేలంగి.
రాజేశ్వర్ టాకీస్
సికింద్రాబాద్.

రేపు 3-30 నుండి గొప్ప విడుదల
ఇంపైన సంగీతము, వినోదవంతమైన ఘట్టములుగల మహత్తర చిత్రం.
డి. ఎస్. మూవీస్
లంబేహాత్
తా॥ మహమూద్, కుమారినాజ్, జైసిఇరాని, నాజ, జగ్‌దీప్ సేథి.
నిర్మాత: దల్‌జీత్‌కృష్ణన్.
దర్శకత్వం: కృష్ణన్‌మాలిక్ సంగీతం: జి. ఎస్. భోలి
లిబర్టీ- బషీర్‌బాగ్ ప్రకాష్- మంగల్‌హాట్
ఆటలు: 3-30, 6-30, 9-30.
—డిస్ట్రిబ్యూటర్స్: సంగీత్ ఫిలిమ్స్, సికింద్రాబాద్.

బహిరంగ వేలం

పోలీసు శాఖకు చెందిన ఈ క్రింద పేర్కొన్న మోటారు శకటాల బహిరంగ వేలం వరంగల్ మామ్నూర్ లైన్స్‌వద్ద 1961 ఆగస్టు 31వ తేదీన ఉదయం 10-30 గం. లకు దిగువ తెలిపిన షరతుల ననుసరించి జరుగుతుంది. మోటారు శకటాల వివరాలు క్రింద ఇవ్వబడినవి:-

(1) వేలంలో పాడదలచినవారు రు. 100ల మొత్తాన్ని బయానా ధనంగా డిపాజిటు చేయవలసి వుంటుంది. వేలం వ్యవహారం ముగిశాక ఇతర లాంఛనలు పూర్తయాక డిపాజిటు డబ్బు వాపసు చేయబడుతుంది.

(2) శకటాల సర్కారు ధర యీ క్రింది విధంగా వుంది:-

(అ) ఎ. పి. టి 2244 ఛెవ. 3 టన్నులు మోడల్ 1948 రు. 4,800.
(ఆ) ఎ. పి. టి 2134 డాడ్జ్. 3 టన్నులు మోడల్ 1946 రు. 3,870.
([illegible]) ఎ. పి. టి. 2916 ఛెవ. 3 టన్నులు మోడల్ 1942 రు. 4,500.
([illegible]) [illegible] 3 టన్నులు మోడల్ 1948 రు.4,000.

[illegible] పోలీసు రవాణా అధికారి

[illegible] అతడు తెలి[illegible]లో[ill